ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -241 పేజీలు - 12 వెల - 03/- గురువారం11 డిసెంబర్ 2025



# ప్రజల ఆకాంక్షల మేరకు
# పథకాల్లో మార్పులు

## ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు

అప్పుల రీ షెడ్యూల్‌తో వడ్డీ భారం తగ్గే ఛాన్స్ -వృద్ధిరేటు పెంచేందుకు అవసరమైన చర్యలు

గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర పెరిగిన ధాన్యం కొనుగోళ్లు



**అమరావతి, డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు జరగాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి శాఖ చేసిన పనులన్నీ తన వద్ద రికార్డు రూపంలో ఉన్నాయని చెప్పారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల సదస్సు నిర్వహించారు. వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని.. అప్పులు రీ షెడ్యూల్ అయితే వడ్డీ భారత తగ్గుందని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# మీ ఆదేశాలతో సభ నడవదు

## లోక్‌సభలో అమిత్ షా, రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం



మీరు నాకు చెప్పొద్దు.. నా అనుభవం 30 ఏళ్లు!:

ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ

న్యూఢిల్లీ **డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):**
పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా కేంద్ర హౌం మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య "ఓట్ చోరీ" ఆరోపణలపై తీవ్ర వాగ్వాదం జరిగింది. బుధవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా అమిత్ షా ప్రసంగాన్ని రాహుల్ గాంధీ అడ్డుకున్నారు. ఓటర్ల జాబితా ల్లో జరిగిన అవకతవకలపై ముందుగా చర్చ జరపాలని డిమాండ్ చేశారు.




# పాక్షిక దర్యాప్తునకు న్యాయస్థానం ఆదేశం

## వివేకా హత్య కేసులో సునీత పిటిషన్...

కీలక ఆదేశాలు ఇచ్చిన సీబీఐ కోర్టు

సునీత పిటిషన్‌పై తీర్పు వెల్లడించిన సీబీఐ కోర్టు

ఇద్దరు కీలక వ్యక్తుల ఫోన్ సంభాషణపై విచారణకు ఉత్తర్వులు

అమరావతి, **డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):**
మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో బుధవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో పాక్షికంగా తదుపరి దర్యాప్తు జరపాలని హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. సమగ్ర దర్యాప్తు కోరుతూ వివేకా కుమార్తె వైఎస్ సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది.

# అధికారుల పనితీరుతోనే గ్రామాల పటిష్టం

## పంచాయితీరాజ్ ఉద్యోగుల సమావేశంలో డిప్యూటీ సిఎం

పల్లెలే దేశానికి వెన్నెముక

ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నా

ప్రతిభ ఆధారంగా పంచాయితీరాజ్ ఉద్యోగుల ప్రమోషన్లు

ఆదాయవనరులు పెంచడంలోనూ ఉద్యోగులే కీలకం

అమరావతి, **డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):**
పల్లెలే దేశానికి వెన్నెముక అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నామని.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతలు ఎలా వచ్చాయో అందరికీ బాగా తెలుసన్నారు




# డ్రోన్ సిటీలో పెట్టుబడులు పెట్టండి

అసెంబ్లింగ్, టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు చేయండి

గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌కు లోకేశ్ విజ్ఞప్తి

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ పనులపై చర్చ

అమెరికాలో ఐటీ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో భేటీ





# యునెస్కో వారసత్వ పండుగగా 'దీపావళి'..

## ప్రధాని మోదీ హర్షం

భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు పులకించిపోతున్నారన్న ప్రధాని

భారత సంస్కృతికి అపూర్వమైన గుర్తింపు లభిస్తోందన్న కేంద్ర మంత్రి షెకావత్

జాబితాలో 16వ భారతీయ అంశంగా దీపావళి

# పట్టు శాలువాల పేరుతో పాలిస్టర్ దందా

## తిరుమలలో మరో భారీ స్కామ్..

మల్బరీ పట్టుకు బదులు పాలిస్టర్ శాలువాలు

పదేళ్లుగా నాసిరకం శాలువాలు అందిస్తున్న సంస్థపై ఆరోపణలు

విజిలెన్స్ తనిఖీల్లో వెలుగు చూసిన భారీ మోసం

కుంభకోణంపై ఏసీబీ విచారణకు టీటీడీ తీర్మానం






# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

వెయ్యికోట్లు విడుదలకు సిఎం రేవంత్ అంగీకారం

వెంటనే విడుదలకు విద్యాశాఖ ఉత్తర్వులు

అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి కంకణం

తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియాదే కీలకం

ధైర్యంతో కాదు...గుండెనిండా ప్రేమతో ఇక్కడికి వచ్చా

చదువు రాకున్నా..చదువు విలువ తెలిసినోడిని

ఉస్మానియా సభలో సిఎం రేవంత్ భావోద్వేగ ప్రసంగం

హైదరాబాద్, **డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్)::** ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన

# మీ ఆదేశాలతో సభ నడవదు

దీంతో అమిత్ షా ఎదురుదాడికి దిగారు. సభలో తాను ఏం మాట్లాడాలి.. అన్న దానిని ఎవరూ నిర్దేశించలేరని అన్నారు. ఓటర్ల జాబితా నవీకరణ, అర్హత కలిగిన ఓటర్ల నిర్ధారణ లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) జరుగుతుందని అమిత్ షా తెలిపారు. ప్రతిపక్షాలు దీనిపై కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. 'మీరు గెలిచినప్పుడు ఓటర్ల జాబితాలు కచ్చితంగా ఉంటాయి. మీరు కొత్త బట్టలు ధరించి ప్రమాణం చేస్తారు. కానీ బీహార్‌లో లాగా మీరు ఓడిపోయినప్పుడు ఓటర్ల జాబితాలో సమస్య ఉందని అంటారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు పని చేయవు' అని హొం మంత్రి అమిత్‌షా అన్నారు. మరోవైపు ఓటర్ల జాబితాపై రాహుల్ గాంధీ నిర్వహించిన మీడియా సమావేశాలు, ఓటు చోరీని 'హైడ్రోజన్ బాంబు'గా పేర్కొనడంపై ఆయన మండి పడ్డారు. ప్రతిపక్షనాయకుడు 'ఓటు చోరీ' గురించి మాట్లాడారు. అయితే కొన్ని కుటుంబాలు తరతరాలుగా 'ఓటు దొంగలు'అంటూ పరోక్షంగా నెహ్రూ, ఇందిరాగాంధీ కు టుంబాలను ఆయన విమర్శించారు. సర్‌పై ప్రతిపక్షాలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయన్న అమిత్‌షా ఆరోపణలకు రాహుల్‌గాంధీ ధీటైన సమాధానం ఇచ్చారు.

**కేంద్రం చేతుల్లో ఎన్నికల కమిషనర్ల నియామకం : రాహుల్‌గాంధీ**

ఈ సందర్భంగా ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలిసారిగా ఎన్నికల కమిషనర్ల నియామకం కేంద్రం చేతుల్లోకి వెళ్లిపోయిందని, దీని వెనుక ఉన్న ఆలోచనను తమకు చెప్పాలని డిమాండ్ చేశారు. హర్యానాలో ప్రభుత్వం ఓటర్లను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో 19 మంది నకిలీ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. హర్యానా లాంటి అనేక ఉదాహరణలు ఉన్నాయని, తాను విలేకరుల సమావేశంలో లేవనెత్తిన అంశాలపై చర్చకు రావాలని రాహుల్‌గాంధీ సవాల్ విసిరారు. హౌంమంత్రి అమిత్ షా ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా, ప్రతిపక్షాలపై ఆయన ఎదురుదాడి వ్యాఖ్యలు సరికాదని అన్నారు. మరోపక్క అమిత్ షా ఎదురుదాడిపై ప్రతిపక్షాలు లోక్‌సభను వాకౌట్ చేశాయి.

**ఓటు హక్కు ప్రభుత్వ దయ కాదు : కేసీ వేణుగోపాల్**

ఓటు హక్కు ప్రభుత్వం దయ కాదని, ప్రజాస్వామ్య ప్రాథమిక సూత్రమని కాంగ్రెస్ సీనియర్ ఎంపీ కేసీ వేణుగోపాల్ అన్నారు. నిష్పాక్షిక ఎన్నికల కోసం ఈసీని తీసుకొచ్చారని, అది ఇప్పుడు రాజకీయ ఒత్తిడి కారణంగా బహిరంగంగా కూలి పక్షపాతంగా మారిపోయిందని తెలిపారు. 'ఓటు చోరీ' దేశ వ్యతిరేక చర్యని, దానిని ఎన్నికల కమిషన్ అనుమతిస్తోందని విమర్శించారు. బీహార్‌లో ఓటర్ల జాబితాలో నుంచి భారీ ఎత్తున ఓటర్లను తొలగించారని అన్నారు. దాదాపు 65 లక్షల మంది ఓటర్లను తొలగించారని, 80 నియోజకవర్గాల్లో రికార్డు స్థాయిలో యువ మరణాలు (50 ఏండ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు) జాబితాలో ఉన్నాయని తెలిపారు.

సర్ అనేది ఎన్నార్సీలా బ్యాక్‌డోర్ వెర్షన్ అని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ విమర్శించారు. ముస్లింలను శాసనసభ్యులుగా కాకుండా ఓటర్లుగా కుదించారన్నారు. ఇటీవల మరణించిన బీఎల్‌ఓల బంధువులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆజాద్ సమాజ్ పార్టీ ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. అందరికీ ఓటు హక్కు ఇచ్చిన ప్రగతిశీల దేశా లలో మనది ఒకటని తెలిపారు. ఎస్ఏడీ ఎంపీ మాట్లా డుతూ దేశంలో స్వేచ్ఛాయుతమైన లేదా న్యాయమైన ప్రజాస్వామ్య ప్రక్రియ మిగిలి లేదన్నారు. ఎన్నికల వ్యవస్థ ను కింది నుంచి పైకి ప్రక్షాళన చేయకపోతే, మొత్తం ప్రక్రి య ఒక ప్రహసనమని పేర్కొన్నారు.

ఆర్ఎస్‌పీ ఎంపీ ఎన్‌కె ప్రేమచంద్రన్ మాట్లాడుతూ సర్ వల్ల మైనారిటీలు, జనాభాలోని బలహీన వర్గాలకు సామూహిక హక్కులు లేకుండా పోతున్నాయని తెలిపారు. జేఎంఎం ఎంపీ విజరు కుమార్ హన్స్‌డాక్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో జరిగిన లోపాలపై అనేక పార్టీలు సమాచారా న్ని సేకరించి ఎన్నికల సంఘాన్ని సంప్రదించాయని, కానీ ఎటువంటి చర్య తీసుకోలేదని అన్నారు. ఇది ఒకటి లేదా ఇద్దరు వ్యక్తుల విషయం కాదు, మొత్తం నియోజకవర్గాల దని తెలిపారు. కానీ ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపీ మియాన్ అల్తాఫ్ అహ్మద్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలోని ప్రతి భాగం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవడానికి ప్రతి అడుగు వేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

**సెంట్రల్ ప్యానల్ చీఫ్‌ల ఎంపిక.. మోడీతో విభేదించిన రాహుల్**

కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ), కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) వంటి కీలకమైన సెంట్రల్ ప్యానళ్ల చీఫ్‌ల ఎంపికలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. ప్రధాని మోడీతో విభేదించారు. పారదర్శక సంస్థలకు నియామకాలను ఖరారు చేయడానికి బుధవారం ప్రధాని మోడీ, కేంద్ర హౌంమంత్రి అమిత్ షాతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత హౌదాలో రాహుల్ పాల్గొన్నారు. 88 నిమిషాలసేపు సీఎంఓలో జరిగిన ఈ సమావేశం అనంతరం అత్యున్నత పదవులకు ప్రభుత్వం ప్రతిపాదించిన పేర్లతో విభేదిస్తున్నట్టు పేర్కొంటూ.. లిఖితపూర్వక అసమ్మతి నోట్‌ను అందజేశారు. అయితే సెంట్రల్ ప్యానళ్ల చీఫ్‌ల ఎంపికలో షార్ట్‌లిస్ట్ చేసిన అధికారులకు సంబంధించిన వివరాలు వెల్లడించలేదు.

# అధికారుల పనితీరుతోనే గ్రామాల పటిష్టం

. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పాను. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించానని వెల్లడించారు. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతు లు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉందని పవన్ అన్నారు. కొన్ని సందర్భాల్లో నిర్ణయం తీసుకుంటే తప్పు.. తీసుకోకుంటే ఒప్పు అయిన పరిస్థితులు ఎదురయ్యాయని చెప్పుకొచ్చారు. అయినా కూడా తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళు తున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎంగా తన సొంత తెలివి తేటలు ఏమీ కూడా వాడడంలేదన్నారు. బలమైన అధికారులు తనతో ఉన్నారని.. రిఫామ్స్ తీసుకువచ్చి పనిచేశారని అన్నారు. గతంలో చాలా అంశాల్లో పారదర్శకత లేదని తన దృష్టికి తీసుకు వచ్చారని.. సమీక్షల సమయాల్లో చిన్న చిన్న మార్పులు తీసుకువచ్చి పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. తన తండ్రి ఒక ప్రభుత్వ ఉద్యోగి అని.. తనకు ఉద్యోగులంటే ఎనలేని గౌరవం ఉందని పేర్కొన్నారు. ఇంట్లో, ఆఫీసుల్లో ఉద్యోగులకు ఉండే సాధక బాధకాలపై తనకు అవగాహన ఉందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులకు ఏమి చేయాలని ఆలోచన చేస్తే.. రిఫామ్స్ తేవాలని అధికారులు చెప్పారని అన్నారు. కష్టపడి పని చేసే వారికి ఎదుగుదల ఎంతో ముఖ్యమని భావించి అమలు చేశామని డిప్యూటీ సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు, మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వారు ఉద్యోగుల ఇబ్బందులను కూడా కనీసం పట్టించుకోలేదన్నారు. తాము ఉద్యోగుల ఇబ్బందులు, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో దాదాపు రెండు లక్ష్లల మంది అవుట్ సోర్సింగ్‌లో ఉన్నారని.. వీరికి పదోన్నతలు ఎలా చేయాలనే అంశంపై మాట్లాడితే వెంకటకృష్ణ వెనెముకలాగా పనిచేశారని తెలిపారు. నేటికీ మన దగ్గర వ్యవస్థలు బలంగా ఉన్నాయంటే వెంకట కృష్ణ, శశిభూషణ్ లాంటి అధికారులు ఉండటమే కారణమని చెప్పారు. ఇదంతా ఒక్కరు చేసింది కాదని.. అందరూ సమిష్టిగా అధికారుల సమూహం పని చేయడం ద్వారానే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. తాను ఎక్కడా జోక్యం చేసుకోలేదని.. క్లీన్ గవర్నెన్స్ కావాలని మాత్రమే అధికారులకు చెప్పానని తెలిపారు. తన తండ్రి తాలూకా అనుభవం తనకు పని చేసింది కాబట్టే.. సీనియారిటీ, క్యాపబులిటీ చూడాలని మాత్రమే చెప్పానన్నారు. బదిలీలు, పదోన్నతులపై అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా సిఫార్సు లెటర్లు ఇచ్చారని.. అయితే వారు సిఫార్సు చేసిన అధికారికి అర్హత ఉంటేనే చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు. ఉమ్మడి ఏపీలో కూడా ఈ విధానం అమలు కాలేదని.. ఈ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అయ్యిందని పవన్ చెప్పారు. పూర్తి పార్శదర్శకంగా పదోన్నతలు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామాలలో మంచి సేవలు అందించాలని కోరుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సంపదను పెంచిన తర్వాత హక్కుల గురించి, జీతాల పెంపు గురించి మాట్లాడాలని ఉద్యోగులకు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా.. అన్నీ ఒకేసారి చేయలేం అనేది గుర్తించాలని పవన్ అన్నారు. గ్రూప్ 1 ద్వారా ఎంపీడీఓలు, డీడీలుగా పదోన్నతిని చట్టబద్ధంగా అమలు చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు సహకారం వల్లే నేడు ఇంతమందికి పదోన్నతులు కల్పించకలిగామన్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును.. పంచాయతీ డెవలప్ మెంట్ ఆఫీసర్‌గా మార్చామని.. 73వ రాజ్యాంగ సూర్తితో గ్రామాలలో డీడీఓ కార్యాలయాలను ప్రారంభించా మన్నారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందితో పని చేసేలా చేశామని చెప్పారు. అన్ని స్థాయిల ఉద్యోగులు ఒకే చోట నుంచి పని చేసేలా సౌకర్యాలు కల్పించామన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేధింపులు రాకుండా చూడాలని సూచించారు. ఉద్యోగులపై దాడి జరిగితే మాత్రం క్షమించేది లేదని.. వారి రక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. అది ప్రజాప్రతినిధి అయినా, రాజకీయ నేత అయినా చర్యలు తీసుకుంటామని అన్నారు. తన శాఖ పరిధిలో ఉన్న అధికారిని దూషిస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఉద్యోగులు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పవన్ తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ఉద్యోగులదే కీలక బాధ్యత అని.. మరింత విస్తృతంగా సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం తీసుకు వచ్చిన సంస్కరణలు నేడు ఆరంభం మాత్రమే అని.. ముందు ముందు చట్టబద్ధంగా మరిన్ని సంస్కరణలు చేస్తామని వెల్లడించారు. 'ప్రతి ఉద్యోగి నా శాఖల్లో నా కుటుంబ సభ్యుడే.. ప్రజలకు సేవలు చేయడం మీ వంతు.. మిమ్మల్ని మంచిగా చూడటం మా బాధ్యత. మీకు ప్రమోషన్లు వస్తే ఎంత ఆనందం చూపారో.. మీ వద్దకు వచ్చే పౌరుడు కూడా మీ సేవలు ద్వారా అంతే ఆనందం పొందాలి. తప్పు చేస్తే నాతో సహా ఎవరైనా శిక్షార్హులే అనేది అందరూ గుర్తుంచుకోండి. పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించాలని కమిషనర్‌ను కోరుతున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు కూడా వెనుకబాటుతనంతో బాధపడు తున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే మన ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు.

# ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు

ఏడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుందని ఆయన వివరించారు. కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి.. యూసీలు ఇవ్వండని వారిని కోరారు. ఫైళ్లళ్లైను పెండింగులో పెట్టొద్దని మంత్రులు, ఉన్నతాధికారులకు సూచించారు. పని తీరు మెరుగు పరచుకోవాలంటూ వారికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంచేశారు. అనంతపురం వేరుశనగ రైతులకు దేశంలోనే తొలిసారి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. ఆ జిల్లాలో కరవు తీర్చేందుకు ఇజ్రాయెల్ సాంకేతికతను పరిశీలించాం. రాయలసీమలో పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఉండేది. అనంతపురం జిల్లాలో నాణ్యమైన వేరుశనగ పండేలా చర్యలు చేపట్టాం. అన్నా హజారే, రాజేంద్రసింగ్ స్ఫూర్తితో జలసంరక్షణ చేపట్టాం. రాయలసీమలో ఇప్పుడు భూగర్భజలాలు పైకి వచ్చాయి. భూగర్భజలాలు 3 మీటర్లకు చేరితే ఖర్చుపెట్టే బ్జడెట్ తగ్గుతుంది. సౌరశక్తి వినియోగించుకుంటే విద్యుత్ డిమాండ్ బాగా తగ్గుతుంది. ఈ ఏడాది కరెంట్ ఛార్జీలు పెంచం. దేశంలో ఇండస్ట్రియల్ పార్కులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మనదే' అని చంద్రబాబు అన్నారు.మరోవైపు ధాన్యం కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. 23 జిల్లాల్లో ఇప్పటి వరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు వివరించారు. గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పెరిగాయని ఈ సందర్భంగా తెలిపారు. మొత్తం 2,606 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రొక్యూర్‌మెంట్ పక్రియ జరుగుతున్నదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద 7.89 కోట్ల గోనె సంచులను రైతులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలోనే రూ.4,085 కోట్ల మేర చెల్లింపులు జరిపినట్లు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఏడాది మొత్తంగా 50.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న ఈ సమీక్షా సమావేశంలో వివరించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తోపాటు వ్యవసాయ, పౌరసరఫరాలు, ఆర్థిక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సమావేశంలో వివిధ శాఖలపై ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు, కార్యదర్శులు, పలు విభాగాల అధిపతుల పాల్గొన్నారు.

# డ్రోన్ సిటీలో పెట్టుబడులు పెట్టండి

అమరావతి, **డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సా?ధించేందుకు, టెక్నాలజీ పరంగా ఏపీని ప్రగతి పథంలో నడిపేందుకు మంత్రి లోకేశ్ ప్రపంచ దిగ్గజ టెక్ కంపెనీల ముఖ్య ప్రతినిధులతో భేటీ అయ్యారు. అమెరికా, కెనడా పర్యటనలో ఉన్న ఆయన బుధవారం.. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌తో పాటు ఇంటెల్, ఎన్‌విడియా, అడోబ్, జూమ్ తదితర సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో సుందర్ పిచాయ్‌తో సుమారు 2 గంటలపాటు భేటీ జరిగింది. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు గూగుల్ ఉన్నతస్థాయి బృందానికి ఈ సందర్భంగా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. విశాఖలో ఏఐ డేటాసెంటర్ ప్రాజెక్టు పనులను ప్రారంభించడంపై చర్చించారు. ఏపీలో రాబోయే డ్రోన్ సిటీ ప్రాజెక్టులో డ్రోన్ అసెంబ్లింగ్, కాలిబ్రేషన్, టెస్టింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేయాలని, విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పొరేషన్ ద్వారా డేటా సెం టర్-సర్వర్ తయారీ ఎకో సిస్టమ్‌ను ప్రోత్సహించాలని సుందర్ పిచాయ్‌కి విజ్ఞప్తి చేశారు. పిచాయ్ మాట్లాడుతూ.. భారత్‌లో క్లౌడ్ రీజియ న్ల విస్తరణతో పాటు 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ యాక్సిలరేటర్' కార్యక్రమం ద్వారా స్టార్ట్‌పలకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఏపీ ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు. శాంటాక్లారాలోని ఇంటెల్ సంస్థ కేంద్ర కార్యాలయంలో ఇంటెల్ ఐటీ విభాగం సీటీవో శేష కృష్ణపురతో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో ఇంటెల్ ఉత్పత్తుల కోసం అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్(ఏటీఎంపీ) యూనిట్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఏపీ నెక్ట్స్ జెన్ టెక్నాలజీ నాయకత్వం సాధించే సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. 'ఇంటెల్-అమరావతి ఏఐ రిసెర్చి సెంటర్'ను శ్రీసిటీ ట్రిపుల్ ఐటీ లేదా ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు.

# పాక్షిక దర్యాప్తునకు న్యాయస్థానం ఆదేశం

ఈ కేసులో దర్యాప్తును లోతుగా చేయకపోతే అసలు నిందితులు తప్పించుకునే ప్రమాదం ఉందని సునీత తరపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. సప్లిమెంటరీ చార్జ్‌షీట్ దాఖలు చేసేలా సీబీఐని ఆదేశించాలని కోరారు. అయితే, దర్యాప్తు ఇప్పటికే ముగిసిందని, మళ్లీ విచారణకు అవకాశం లేదని నిందితుల తరపు న్యాయవాదులు వాదించారు.ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు, నిందితుడు సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్ యాదవ్, వైఎస్ భాస్కర్ రెడ్డి సోదరుడి కుమారుడు అర్జున్ రెడ్డి మధ్య జరిగిన ఫోన్ సంభాషణలపై దృష్టి సారించాలని సీబీఐకి సూచించింది. ఆ సంభాషణకు సంబంధించిన వివరాలపై దర్యాప్తు జరపాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. కోర్టు తాజా ఉత్తర్వులతో ఈ కేసులో మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని సునీత వర్గం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# యునెస్కో వారసత్వ పండుగగా 'దీపావళి'..

న్యూఢిల్లీ **డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):**

భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగకు ప్రపంచ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. యునెస్కో తన 'మానవ సంస్కృతికి చెందిన వారసత్వ జాబితా' లో దీపావళిని చేర్చినట్లు బుధవారం ప్రకటించింది. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో స్పందిస్తూ.. "భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ వార్తతో పులకించిపోతున్నారు. దీపావళి మన సంస్కృతి, విలువలతో పెనవేసుకుపోయింది. ఇది మన నాగరికతకు ఆత్మ లాంటిది. ఈ గుర్తింపుతో దీపావళి ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా మరింత పెరుగుతుంది. శ్రీరాముడి ఆదర్శాలు మనందరినీ ఎల్లప్పుడూ నడిపించాలి" అని పేర్కొన్నారు.కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కూడా స్పందిస్తూ, ఇది భారత్‌కు చారిత్రక దినమని అభివర్ణించారు. ప్రధాని మోదీ హయాంలో భారత సాంస్కృతిక వారసత్వానికి అపూర్వమైన అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని ఆయన అన్నారు.మొట్టమొదటిసారిగా భారత్ ఆతిథ్యమిస్తున్న యునెస్కో 20వ అంతర్ ప్రభుత్వ కమిటీ సమావేశాలు ఈ నెల 8 నుంచి 13 వరకు ఢిల్లీలోని ఎర్రకోటలో జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లోనే దాదాపు 80 దేశాలు సమర్పించిన 67 ప్రతిపాదనలను పరిశీలించి, దీపావళికి ఈ గుర్తింపునిస్తున్నట్లు యునెస్కో ప్రకటించింది. ఇప్పటివరకు ఈ జాబితాలో కుంభమేళా, దుర్గాపూజ, గుజరాత్ గర్బా, యోగా సహా 15 భారతీయ అంశాలు ఉండగా, తాజాగా దీపావళి చేరికతో ఈ సంఖ్య 16కి పెరిగింది.

# పట్టు శాలువాల పేరుతో పాలిస్టర్ దందా తిరుమలలో మరో భారీ స్కామ్..

**డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):**

కలియుగ దైవం తిరుమల శ్రీవారి సన్నిధిలో వరుస కుంభకోణాలు బయటపడటం భక్తులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పరకామణిలో చోరీ, కల్తీ నెయ్యి సరఫరా వంటి ఘటనలు మరువక ముందే ఇప్పుడు పట్టు శాలువాల కొనుగోళ్లలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. శ్రీవారికి విరాళాలు ఇచ్చే దాతలు, వీఐపీలకు అందించే మల్బరీ పట్టు శాలువాలకు బదులుగా, ఓ సంస్థ పదేళ్లుగా 100 శాతం పాలిస్టర్ శాలువాలను సరఫరా చేసినట్లు టీటీడీ విజిలెన్స్ తనిఖీల్లో తేలింది.వివరాల్లోకి వెళితే.. శ్రీవారిని దర్శించుకునే దాతలు, వీఐపీలకు రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం అందించి, పట్టు శాలువాతో సత్కరించడం ఆనవాయతీ. దీని కోసం టీటీడీ ఏటా కోట్ల రూపాయలు వెచ్చించి పట్టు శాలువాలను కొనుగోలు చేస్తుంది. అయితే, నగరికి చెందిన వీఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్ అనే సంస్థ 2015 నుంచి టెండర్ దక్కించుకుని శాలువాలు సరఫరా చేస్తోంది. ఇటీవల టీటీడీ బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు ఈ శాలువాల నాణ్యతపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

టెండర్ నిబంధనల ప్రకారం స్వచ్ఛమైన మల్బరీ పట్టుతో, నిర్దిష్టమైన బరువు, పరిమాణంలో శాలువాలు నేయాలి. వాటిపై 'ఓం నమో వేంకటేశాయ' అనే అక్షరాలతో పాటు శంకు, చక్ర నామాలు ఉండాలి. కానీ, సరఫరా అయిన శాలువాలు పూర్తి పాలిస్టర్‌తో ఉన్నాయని తేలింది. కేవలం రూ.350 నుంచి రూ.400 విలువ చేసే ఈ నాసిరకం శాలువాలను ఒక్కొక్కటి రూ.1,389 చొప్పున టీటీడీకి విక్రయించి సంస్థ మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు.ఈ శాలువాల నమూనాలను బెంగళూరు, ధర్మవరంలోని సెంట్రల్ సిల్క్ బోర్డ్ ల్యాబ్‌లకు పంపించగా, అవి పాలిస్టర్‌తో తయారైనవేనని నివేదికలు స్పష్టం చేశాయి. ఈ కుంభకోణంపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని టీటీడీ పాలకమండలి తీర్మానం చేసింది. దీనిపై దర్యాప్తు చేసి, బాధ్యులపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డైరెక్టర్ జనరల్‌ను కోరింది. గతంలో కాంచీపురంలోని ల్యాబ్‌లో పరీక్షించినప్పుడు నమూనాలను మార్పిడి చేసి ఉంటారని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



## కార్మికులకు ఉద్యోగాలు కల్పించడం పట్ల హర్షం

**- కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరికోట షాలేం**



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** 2020, 2021, 2022, 2023 సంవత్సరాలలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా అకస్మాత్తుగా మరణించిన 13 మంది ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు ఆంధ్రప్రదేశ్ కూటమి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు కి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కి, ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను.

ప్రజాసేవలో ముఖ్యమైన పాత్ర పోషిస్తూ, ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన పారిశుద్ధ్య సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం చూపిన ఈ దయ, సహానుభూతి, సేవాభావం వారికి ఒక కొత్త జీవితం, కొత్త ఆశ ని అందించింది. ఈ 13 కుటుంబాల ఆనందంలో భాగస్వామ్యుడిగా, వారి భవిష్యత్తుకు భద్రత కల్పించే ఈ నిర్ణయం పట్ల హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరికోట షాలేం ప్రభుత్వానికి మరియు స్థానిక ప్రజల పట్ల ఎల్లప్పుడూ సేవాభావంతో ఉన్న మా ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి




**ఎమ్మిగనూరు, డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్)**
పండిచిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతే కూటమి ప్రభుత్వానికి రైతులు పాడి కడతారు భూమిలేని కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలనీసిపిఐ – ఏఐకేఎస్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ ధర్నాకి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్రపి రామచంద్రయ్య గౌరవ అధ్యక్షుడు పి రామచంద్రయ్య పాల్గొన్నారు.

## ఏపీ టెట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీఈఓ

**పరీక్షలు ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ నమోదు కాలేదు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 10)**ఏపీ టెట2025 పరీక్షలు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి యస్. శ్యామ్యూల్ పాల్ నగరంలోని అయాన్ డిజిటల్ కేంద్రం మరియు దూపాడులోని కే.వి. సుబ్బారెడ్డి ఐయాన్ డిజిటల్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. జిల్లాలో మొదటి రోజు ఏర్పాటు చేసిన 665 మంది అభ్యర్థులకు గాను 590 మంది హాజరయ్యారు, కాగా 75 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని, పరీక్ష పూర్తిగా ప్రశాంత వాతావరణంలో సాగిందని డీఈఓ తెలిపారు.
ఏపీ టెట్ పరీక్షలు డిసెంబర్ 21 వరకు కొనసాగనున్నాయి. పరీక్షా నిర్వహణలో డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈఓ లు శ్రీ ఆదాం భాష, శ్రీ వినోద్ కుమార్ మరియు శ్రీమతి వనజ కుమారి బాధ్యతలు నిర్వహించారు.

# ఆదోని జిల్లా జేఏసి కమిటీ కి మద్దతు తెలిపిన బీఎస్పి నాయకులు




**ఎమ్మిగనూరు, డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక ఎమ్మిగనూరు పట్టణం నందు వైయస్సార్ సర్కిల్ నందు విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు ఏర్పాటు చేసిన ఆదోని జిల్లా సాధన జేఏసీ కమిటీకి బహుజన సమాజ్ పార్టీ అధ్యర్యంలో మద్దతు తెలిపిన అనంతరం రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీ నారాయణ
మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం ఆదోని ఏరియా ఏదైతే ఉందో పూర్తిగా వెనుకబడిన ప్రాంతం ఆలూరు, ఆదోని, పత్తికొండ, నియోజకవర్గం కరువు ప్రాంతాలు అదేవిధంగా ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గలు ఈ ఐదు నియోజకవర్గాల నుంచి ప్రజలందరూ కూడా వలసలు వెళ్లే పరిస్థితి నేటికీ కొనసాగుతూ ఉంది. అదేవిధంగా విద్య, వైద్య పరంగా ఈ ప్రాంతమంత వెనకబడి ఉంది ఎమ్మిగనూరు నుంచి మంత్రాలయం నుంచి శ్రీశైలం వరకు రైల్వే లైన్ నిర్మాణం ఇప్పటివరకు మొదలు పెట్టకపోవడం అదేవిధంగా వేదవతి గుండ్రేవుల ప్రాజెక్టులు ఇప్పటికీ కూడా రాజోలి బండ కుడి కాలువను కూడా ఇప్పటివరకు కూడా మొదలు పెట్టకపోవడం అనేది ఈ ప్రాంతం పట్ల పాలకులుకున్న నిర్లక్ష్యం అని తెలిపారు. ఇప్పటికీ ఆదోని ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించకుండా ప్రజలు డిమాండ్ చేసే స్థితికి తీసుకురావడం అనేది వీళ్ళ నిర్లక్ష్యం కాబట్టి ఆదోని ప్రాంతాన్ని వెంటనే జిల్లాగా ప్రకటించి ఈ ప్రాంతంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ఏవైతే పెండింగ్లో ఉన్నాయో అవన్నీ కూడా కంప్లీట్ చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అదేవిధంగా లోకేష్ బాబు కూడా ఈ విషయమై శ్రద్ధ తీసుకొని వెంటనే జిల్లా ప్రకటించాలని చెప్పి డిమాండ్ చేయడం జరిగింది. ఈరోజు ఇక్కడ జేఏసీ నాయకులు అందరూ కూడా ఎవరైతే రిలే నిరాహార దీక్షలకు పునుకున్నారో వారికి ముందు, ముందు చేయబోయే ఎటువంటి కార్యక్రమాలకైనా బహుజన సమాజ్ పార్టీ మద్దతు ఇస్తుందని నాయకులు అందరూ కూడా మేము వెన్నంటి ఉంటామని తెలియజేయడం జరిగింది. కాబట్టి ఈ విషయాలని దృష్టిలో పెట్టుకొని అన్ని నియోజకవర్గ ప్రాంతాలలో ఈ ఉద్యమము మొదలైంది మరి దీనిని నిర్లక్ష్యం చేస్తే దీని పర్యవసానము మీరు అనుభవించాల్సి పరిస్థితి ఉంటుందని చెప్పి వారు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు, వాల్మీకి బాయ్ చార రాష్ట్రా కన్వీనర్ బోయ రవి కుమార్, అసెంబ్లీ ఇంచర్జ్ ఏ.సి ప్రశాంత్, విద్యార్థి యువజన నాయకులు బి. ఈరేష్ మరియు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బందికి ఉచిత మెడికల్ క్యాంప్.



**గుత్తి డిసెంబర్ 10 : (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి తాహసిల్దార్ కార్యాలయంలో బుధవారం వీఆర్ఏ మరియు రెవిన్యూ సిబ్బంది కి తాహసిల్దార్ పుణ్యవతి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ఏ ల కుటుంబాలకు ఉచితంగా బీపీ, షుగర్, గుండె వంటి పలు రోగాలను ఉచితంగా పరీక్షలు చేశారు. మండలంలోని వీఆర్ఏ కుటుంబాలు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. ముందుగా ఈ హెల్త్ క్యాంప్ కి వచ్చిన డాక్టర్లు ఫిజియోథెరపీ గురించి రెవిన్యూ సిబ్బంది కి చక్కటి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పుణ్యవతి, డిప్యూటీ తాహసిల్దార్ లలిత,ఆర్ ఐ అంజన్ ప్రసాద్,వైద్యులు వెంకటేష్, వెంకటరమణ,సీనియర్ అసిస్టెంట్ ఆనంద్,వీఆర్వోలు వెంకట్ రాముడు ప్రవీణ్ కుమార్ స్వామి సురేంద్ర ,నాగరాజు, వి ఆర్ ఏ లు చిరంజీవి,నారాయణ స్వామి,సుధాకర్,జగదీశ్ మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి అధ్యక్షతన కోటి సంతకాల ప్రతుల సేకరణ తరలింపు







**ఎమ్మిగనూరు, డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):**
పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టమైన ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల మహా కార్యక్రమం ఒక ప్రజా ఉద్యమంగా మారిందిఈ మహా ఉద్యమం పురోగతిని వివరించేందుకు 10వ తేదీన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారి అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించబడింది
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు మాట్లాడుతూఈ ప్రతులు కేవలం కాగితాలు కాదు,ప్రజల మనసులో ఉన్న ఆవేదన, ఆశలు, భవిష్యత్తుపై ఉన్న నమ్మకం, జగన్ గారిపై ఉన్న విశ్వాసానికి ప్రతిబింబం అని తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు చూపిన నిబద్ధత మాకు గర్వకారణం అని తెలియజేసారులి
.ప్రతి గడపను తట్టి, ప్రతి ఇంటిని సందర్శించి, ప్రతి వ్యక్తిని చైతన్యపరిచిన మన కార్యకర్తలు నిజంగా పార్టీకి వెన్నెముక అని పార్టీ కోసం రాత్రింబవళ్ళు శ్రమించిన కార్యకర్తలను మేము ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకుంటాం అంటూ,అలాగే వారి త్యాగాన్ని మేము ఎప్పటికి మరవలేము అని తెలిపారుపార్టీ కార్యకర్తలకు భవిష్యత్తులో తగిన గుర్తింపు, తగిన స్థానం ఇవ్వడం మా బాధ్యత, మా వాగ్దానం, మా ధర్మం అని తెలిపారుఈ మాటలు అక్కడ ఉన్న ప్రతి కార్యకర్తలో కొత్త స్ఫూర్తిని నింపాయి పార్టీ, ప్రజలు, కార్యకర్తల మధ్య విడదీయరాని బంధం అని రాష్ట్రా కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మాట్లాడారు. కోటి సంతకాల సేకరణ కేవలం ఒక కార్యక్రమం కాదు, ఒక ప్రజా పోరాటం, ఒక సామూహిక స్వరము, ఒక నాయకత్వం పై నమ్మకం యొక్క మహా నిరూపణ అని విపులంగా వివరించారు ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు ఇంత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావడం పార్టీ బలం ఎంత లోతులో ఉందో స్పష్టంగా చూపిస్తుంది అని చెప్పారు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారు తెలిపారుఈ కార్యక్రమంలో పట్టణ మునిసిపల్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్స్ మరియు మండల స్థాయి నాయకులు అయిన ఎంపీపీ లు, ఎంపీటీసీలు, మండల కన్వీనర్లు , రాష్ట్ర %ఉ% జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, నియోజకవర్గ అనుబంధ విభాగా ల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు,యువ నాయకులు, బూత్ కమిటీలు సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నన్నూరుగ్రామంలోసచివాలయాన్ని సక్షం అంగన్వాడీ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం బుధవారం నన్నూరు గ్రామంలో ముందుగా సచివాలయంలో మూమెంట్ రిజిస్టర్, హాజరు పట్టిక తదితర కార్యాలయ సంబంధిత రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. సిబ్బంది హాజరు, సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సేవల స్థాయి గురించి సిబ్బందితో ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరవ్వాలని జేసీ ఆదేశించారు. ప్రజలను సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా పనిచేయాలని స్పష్టం చేశారు. సేవలకు సంబంధించి పెండింగ్ లేకుండా ప్రాధాన్యతతో క్లియర్ చేయాలని సూచించారు. ఆ తరువాత గ్రామంలోని సక్షం అంగన్వాడి కేంద్రాన్ని కూడా ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడిలో నిర్వహణ, పిల్లలకు అందుతున్న ఆహారం, పోషణ ప్రణాళికల అమలుపై సమగ్రంగా పరిశీలించారు. పోషణ యాప్లో నమోదు చేసిన వివరాలు, రికార్డులు, హాజరు సమాచారం, పంపిణీ ప్రక్రియను కూడా పరిశీలించారు. పిల్లలకు సరైన పోషకాహారాన్ని తప్పనిసరిగా అందించాలని, అంగన్వాడి పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, గర్భిణీ స్త్రీలకు టేక్ హోమ్ రేషన్ను సక్రమంగా, ఏ లోపాలు లేకుండా అందించాలని జాయింట్ కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

## రామదుర్గం సొసైటీ చైర్మన్ గా లక్ష్మీకాంత్ బాధ్యతలు







**చిప్పగిరి, డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం రామదుర్గం సొసైటీ చైర్మన్ గా లక్ష్మీకాంత్ బుధవారం బాధ్యతలు చేపట్టారు, సింగిల్ విండో డైరెక్టర్ గా పరమేష్ ముసలప బాధ్యతలు స్వీకరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్డోనా సోసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, టిడిపి మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, సాగునీటి అధ్యక్షుడు నగరడోన కిష్టప్ప పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు, రామదుర్గం టిడిపి సీనియర్ నాయకులు తిమ్మయ్య , నగరడోన కమ్మ పులి కొండ, రామదుర్గం మాధవులు, చైర్మన్ లక్ష్మీకాంత ను శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు, రామదుర్గం సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రివర్యులు నారా లోకేష్ కు, ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి, కి వైకుంఠం ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, బెల్డోన సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని వైకుంఠం కుటుంబం ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని తెలిపారు, చిప్పగిరి టిడిపి మండల కన్వీనర్ కొండ పురుషోత్తం మాట్లాడుతూ పార్టీని మరో మరింత బలోపేతం చేయడానికి గ్రామస్థాయి నుంచి మంచి అవకాశాలు వస్తున్నాయని ప్రభుత్వం అన్ని విధాలుగా ముందుకు దూసుకుని వెళుతుందని తెలుగుదేశం పార్టీ అంటే ప్రజల పార్టీ అని తెలిపారు, సాగునీటి అధ్యక్షుడు నగరడోన కిష్టప్ప మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లో సిసి రోడ్లు ,డ్రైన్లు, హౌసింగ్, అనేక పనుల్లో గ్రామస్థాయిలో అభివృద్ధి ముందుకు సాగుతుందని వైకుంఠం జ్యోతి, వైకుంఠం ప్రసాద్ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటారని, ప్రతి కార్యకర్త కష్టపడి పని చేస్తే మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో నగర డోన బోయ వంద్రప్ప ,బోయ ఎర్ర సంజప్ప , గొల్ల పంపాపతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డేర సంఘం నాయకులు



**గుత్తి డిసెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి మండలం వడియారాజుల సంఘం లోని , వడ్డెర నాయకులు, గుంతకల్ నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆలూరు లోని ఎమ్మెల్యే స్వగృహం నందు కలవడం జరిగింది, ముందుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుత్తి పామిడి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ వడ్డెర సంఘం నాయకులు, శాలువాలు కప్పి పూలమాలలు వేసి వారు మాట్లాడుతూ మా కుల సంఘం తరుపున జంగాల కాలనీ దగ్గరలో స్థలం తీసుకున్నాము, మాకు పట్టాలు ఇప్పించి, అర్హులైన వడ్డెర లకు, గృహాలు మంజూరు చేయవలసినదిగా కోరడం జరిగినది ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సానుకూలంగా స్పందించి మాకు హామీ ఇవ్వడం జరిగింది, మా వడ్డెర సోదరులు సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదములు తెలిపినాము, ఈ కార్యక్రమం లొ సూర్య వంశ వడియారాజుల సంఘం గుత్తి అధ్యక్షులు, పీట్ల చిరంజీవి, ఉపాధ్యక్షులు, హనుమంతు, గౌరవధ్యక్షులు తిరుపతయ్య, ఓసీసీఐ ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ లక్ష్మీదేవమ్మ, ఓసీసీఐ ఏపీ స్టేట్ ఆర్గనైజయింగ్ సెక్రటరీ మరియు టీడీపీ ప్రధాన కార్యదర్శి బత్తల మారుతి ప్రసాద్, వెంకట రాముడు, రామాంజినేయులు, మునేష్, నాగరాజు, చంద్ర, తదితర వడ్డెర బంధువులు సోదరులు పాల్గొన్నారు

# ప్రజా ఉద్యమానికి "ఊపిరి" పోసిన "అనంత"



**ప్రజల సంతకాలే కూటమి ప్రభుత్వానికి ఉరితాళ్లు**
**వైఎస్ జగన్ హయాంలో విద్య,వైద్యానికి పెద్దపీట**
**కూటమి పాలనలో వైద్య రంగం నిర్వీర్యం**
**ఈనెల 15 న అనంతపురంలో భారీ ర్యాలీ**
**జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ**
**వైసీపీ జిల్లా కార్యాలయానికి సంతకాల ప్రతులు**
**బైక్ ర్యాలీ నిర్వహించిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు**








**అనంతపురం డిసెంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి అపూర్వ స్పందన వచ్చిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రజలు చేసిన సంతకాలే కూటమి ప్రభుత్వానికి ఉరితాళ్లు అని అభివర్ణించారు. అక్టోబర్ 10వ తేదీన అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రారంభించిన కోటి సంతకాల సేకరణ విజయవంతంగా ముగిసింది. బుధవారం అనంత వెంకటరామిరెడ్డి క్యాంప్ కార్యాలయం నుంచి సంతకాల ప్రతులను వైసీపీ జిల్లా కార్యాలయానికి తరలించారు. ముందుగా క్యాంప్ కార్యాలయం వద్ద సంతకాల ప్రతులను ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాక్సుల్లో ఉంచారు. ఆ తర్వాత ప్రత్యేక వాహనంలో వాటిని ఉంచి బైక్ ర్యాలీగా వెళ్లి వైసీపీ జిల్లా కార్యాలయం వద్దకు చేర్చారు.

### కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని పేదలకు చేరువ చేసాం

ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై 18 నెలల్లోనే అనేక పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. రైతు సమస్యలు, విద్యార్థి సమస్యలపై ఆందోళనలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని పేదలకు చేరువ చేశారని చెప్పారు. ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీలతో పాటు వాటికి అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. కోవిడ్ వంటి పరిస్థితులు ఉన్నా 7 మెడికల్ కాలేజీలను పూర్తి చేసి వైసీపీ పాలనలోనే 5 కళాశాల్లో తరగతులు ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. మిగిలిన 10 మెడికల్ కళాశాలల నిర్మాణాలను 30 శాతం నుంచి 70 శాతం పూర్తి చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాలేజీల ప్రైవేటీకరణకు పూనుకుందని తెలిపారు. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే మెడికల్ కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ సీట్ల కోటా రద్దు చేస్తామని చెప్పిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు ఆ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పైగా ప్రైవేట్ వాళ్లకు కళాశాలలను అప్పగించి అందులోని సిబ్బందికి ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సంతకాల సేకరణ చేశారని, దీనికి అనూహ్యమైన స్పందన వచ్చిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 60 వేల సంతకాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రజల నుంచే కాకుండా గత ఎన్నికల్లో కూటమికి ఓటు వేసిన వాళ్లు కూడా సంతకాల సేకరణలో భాగస్వాములయ్యారని తెలిపారు. అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గంలో 84,339 సంతకాలు సేకరించామని, వాటన్నింటినీ డిజిటలైజ్ చేసినట్లు చెప్పారు. వైసీపీ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ప్రజా స్పందనను చూసి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరచి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని తెలిపారు. నియోజకవర్గాల వారీగా వచ్చిన సంతకాల ప్రతులను జిల్లా కేంద్రంలోని వైసీపీ కార్యాలయం వద్దకు చేర్చి ఈనెల 15వ తేదీన అనంతపురంలో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆ తర్వాత వైసీపీ రాష్ట్ర కార్యాలయానికి ప్రత్యేక వాహనాల్లో వాటిని తరలిస్తామన్నారు. ఈనెల 17వ తేదీన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో గవర్నర్‌ను కలిసి సంతకాల ప్రతులను అందిస్తామని చెప్పారు. ప్రభుత్వం దిగివచ్చేలా ఈనెల 15వ తేదీన అనంతపురంలో ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### కార్యకర్తలను బెదిరించినా వెనకడుగు వేయలేదు

వైసీపీ అనంతపురం జిల్లా పరిశీలకులు నరేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన సంతకాల సేకరణకు అడుగడుగునా ఆంక్షలు విధించారన్నారు. వైసీపీ కార్యకర్తలను బెదిరించినా వెనకడుగు వేయలేదని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున సంతకాలు చేశారన్నారు. అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో టార్గెట్‌కు మించి సంతకాలు చేశారని, ప్రజల మద్దతుతోనే ఇదంతా సాధ్యమైందని తెలిపారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## క్యాన్సర్ బాలునికి అండగా నారా లోకేష్

**దగ్గుపాటి చొరవతో రూ.12లక్షలు ఎల్.ఓ.సీ ద్వారా సాయం**
**ఎమ్మెల్యే, మంత్రికి ధన్యవాదాలు తెలిపిన బాలుని కుటుంబం**



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** ప్రాణాంతకమైన బ్లడ్ క్యాన్సర్ తో 12ఏళ్ల వయసు నుంచి బాధపడుతున్న బాలునికి ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. అనంతపురం నగరంలోని వేణుగోపాల్ నగర్ కు చెందిన చిన్నికృష్ణ ఉదయ్ పవన్ కుమార్ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. బెంగుళూరులోని శ్రీ శంకర క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా బాలుడికి చికిత్స అందిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్, కీమోథెరపీ కోసం లక్షల్లో ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. తమకు సాయం అందించాలంటూ గత నెలలో మంత్రి నారా లోకేష్ ని అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో కుటుంబసభ్యులు కలిశారు. బాలుని గురించి తెలుసుకోవాలని మంత్రి లోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటికి సూచించారు. వెంటనే ఎమ్మెల్యే చొరవ తీసుకుని బాలుని ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. బాలునికి ఎలాగైనా సాయం అందించాలన్న ఉద్దేశ్యంతో రూ.12 లక్షలు సాయం అందించేందుకు ప్రయత్నాలు చేశారు. విషయాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన కూడా మానవత్వంతో స్పందించారు. సీఎంఆర్ఎఫ్ పరిధిలో చికిత్సలకు ముందే ఎల్.ఓ.సి ద్వారా రూ.12 లక్షలు సాయం అందజేశారు. దీనిపై చిన్నారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ బిడ్డ కోసం ఇంత సాయం చేస్తున్న మిమ్మల్ని ఎప్పటికీ మరువలేమన్నారు. బాలుడు క్యాన్సర్ నుంచి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు..

## నాణ్యతగా మధ్యాహ్న భోజనం

**ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు గంజిమల దేవి సూచనలు**



**శ్రీ సత్య సాయి (కొత్తచెరువు), డిసెంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** కొత్తచేరువు మండలంలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు పరిస్థితులను ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు గంజిమల దేవి ప్రత్యక్షంగా పరిశీలించారు. బుధవారం మొదటగా మండలం లోని ఎంపీపీ పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యత, రుచి, శుభ్రతను పరిశీలించి "భోజనం చాలా బాగుంది" అని ప్రశంసించారు. మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న ఏజెన్సీ ప్రతినిధులను సన్మానించారు. పాఠశాల హెడ్ మాస్టర్ , సిబ్బంది ఆమెను అభినందించారు. అనంతరం జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మట్లాడారు. మెనూ మేరకు భోజనం అందుతున్నదా, నాణ్యత ఎలా ఉంది అనే విషయాలపై విద్యార్థుల నుంచి సమాచారాన్ని సేకరించారు. అలాగే కొత్తచేరువు బాలుర ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. భోజనం రుచి, నాణ్యత, పరిమాణం పరిశీలించగా చాలా బాగుందని గంజిమల దేవి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం, పోషకాహారం మా ప్రాధాన్యత. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** గుంతకల్లు పట్టణంలోని డా.సరోజినీ నాయుడు పురపాలక ఉన్నత పాఠశాల (బాలికల)ను బుధవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, విద్యార్థులతో భోజనం బాగుందా, రోజు ఏం మెనూ పెడుతున్నారు, భోజనం నాణ్యతగా ఉందా అంటూ ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. తదనంతరం పదవ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు బోధించారు. పదవ తరగతిలో మ్యాథమెటిక్స్ లో త్రికోణమితి అనే చాప్టర్ లో ఒక ప్రాబ్లం ఇచ్చి దీనిని సాల్వ్ చేయాలని విద్యార్థులకు సూచించగా, కొంతమంది విద్యార్థులు ప్రాబ్లం పరిష్కరించారు. విద్యార్థులంతా కూడా మ్యాథ్స్ ప్రాబ్లంలను సాల్వ్ చేసేలా మంచి బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాక్షించారు.

### సిబ్బంది ఇబ్బందులున్నాయి త్వరలో వాటిని పరిష్కరిస్తా

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వజ్రకరూరు మండలంలో విలేజ్ హెల్త్ క్లినిక్ లను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి 149 విలేజ్ హెల్త్ క్లినిక్లను మంజూరు చేయడం జరిగిందని, వాటిని రెండు మూడు నెలలలోపు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పెట్టుకోవడం జరిగిందని, రాబోయే పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్రస్థాయిలో ప్రణాళిక తయారు చేయడం జరిగిందని, క్షేత్రస్థాయిలో ప్రణాళిక ఏ విధంగా అమలు అవుతుందో చూసేందుకు గుంతకల్లు పట్టణంలోని డా.సరోజినీ నాయుడు పురపాలక ఉన్నత పాఠశాల (బాలికల)ను తనిఖీ చేశామన్నారు. ఒకటి, రెండు లొకేషన్ లలో సిబ్బంది ఇబ్బందులు ఉన్నాయని, త్వరలో వాటిని పరిష్కరిస్తామన్నారు. అకడమిక్ ఇన్స్ట్రక్టర్ విద్యావలంటీర్ కు సంబంధించి జిల్లాలో 80 దాకా ఖాళీలు ఉన్నాయని, వారిని నియమించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చియున్నారని, ఎక్కడైతే ఉపాధ్యాయుల సమస్య ఉన్న చోట కొంతవరకు పూర్తిగా నియమించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్పి శ్రీనివాస్, డిఎల్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ రమాదేవి, ఎంఈఓ2 సుబ్బరాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## "హలో యువత మేలుకో చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో"

**పోస్టర్లను విడుదల చేసిన జిల్లా ఎస్ పి.జగదీష్**
**యువతలో పెరుగుతున్న వ్యసనాలపై విస్తృత అవగాహన**
**ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం ప్రారంభం**
**రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. సంతోష్ కుమార్**




**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా యువతలో వేగంగా పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం, గుట్కా, గంజాయి,మద్యం వంటి చెడు వ్యసనాల ప్రభావాన్ని అరికట్టేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఒక సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. "హలో యువత మేలుకో %-% చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో" పేరుతో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను అనంతపురం జిల్లా పోలీసు అధికారి జగదీష్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి రోజూ నమోదు అయ్యే కేసుల్లో పెద్ద సంఖ్య యువతలో వ్యసనాలకు సంబంధించినవే నని పేర్కొన్నారు. డ్రగ్స్, గుట్కా, మద్యం వంటి ఉపద్రవాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాదు,విద్యను, ఉపాధిని, భవిష్యత్తును, కుటుంబ శాంతిని పూర్తిగా నాశనం చేస్తున్నాయన్నారు. యువతను వ్యసనాల బారిన పడదీయడానికి ప్రయత్నించే మాఫియాలు, అక్రమ వ్యాపారులపై సామాజిక జాగ్రత్త తప్పనిసరి అని తెలియజేశారు. కుటుంబం,పాఠశాల,పోలీసులు,సమాజం కలిసి పనిచేస్తేనే వ్యసనాలకు అడ్డుకట్ట వేయగలమని తెలిపారు. యువజన సంఘాలు ముందుకు వచ్చి సామాజిక బాధ్యతతో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ"రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కాలేజీ, ప్రతి గ్రామం, ప్రతి నగరంలో యువజన, విద్యార్థి వర్గాలలో విస్తృత ప్రచారం ప్రారంభిస్తున్నామన్నారు. వాల్‌పోస్టర్లు, అవగాహన సమావేశాలు, ర్యాలీలు, కళాజాథాలు, సెమినార్ల ద్వారా 'వ్యసనాలన్నీ వినాశనాలకు ప్రారంభం' అనే సందేశాన్ని ప్రతి యువకునికి చేరుస్తామని తెలిపారు. ముఖ్యంగా వ్యసనాల వ్యాపారానికి రాజకీయ సంరక్షణ ఉండకూడదన్నారు. సమాజం జాగ్రత్తగా నిలబడితేనే యువతకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు. వ్యసనం వ్యక్తిగత సమస్య కాదు అని కుటుంబం, సమాజం, రాష్ట్రాన్ని ప్రభావితం చేసే సామూహిక ప్రమాదమన్నారు. అందుకే క్రీడలు, పుస్తకాలు, కళలు, సేవా కార్యక్రమాలు వంటి సానుకూల దారుల్లో యువతను నడిపించేందుకు మా ఉద్యమం కొనసాగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు, కార్యదర్శులు ఎం. ఆనంద్, ఎస్. శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఏ. సురేంద్ర, నాయకులు బండారు తేజ, తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాస ఉత్సవాలకు వరదరాజ స్వామి దేవస్థాన కమిటీ, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌కి ఆహ్వానం అందజేత



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీ వరదరాజ స్వామి వారి దేవస్థానంలో జరగనున్న ధనుర్మాస ఉత్సవాల సందర్భం గా కమిటీ సభ్యులు శాసన సభ్యుడు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవాల ఏర్పాట్లు, కార్యక్రమాలపై కమిటీ సభ్యులు ఎమ్మెల్యేతో చర్చించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, సంకా వెంకట్రావు వరదరాజ స్వామి దేవస్థానం చైర్మన్ భారత లక్ష్మీ పద్మావతి, పాలకవర్గ సభ్యులు ఏనుగుల సీతారావమ్మ, గల్లా ఫణీంద్ర మణి, కందిబండ రమేష్, ఉద్దంటి వాసు, దేవత శ్రీరామమూర్తి, గండికోట గోపాలకృష్ణమూర్తి, గోలి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఉత్సవాలు విజయవంతంగా జరిగేలా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# కరాటే విజేతలను అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లా బనగాలపల్లెలో 07-12-2025 న ఆంధ్రప్రదేశ్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ కోలా ప్రతాప్ సమక్షంలో నిర్వహించిన 1st Andhra Pradesh Shito Ryu Karate Championship - 2025 లో జగ్గయ్యపేట పట్టణానికి చెందిన వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి పతకాలను సాధించారు.

విజేతల వివరాలు :
సి.హెచ్.అభినయ్ – కాటా విభాగంలో గోల్డ్ మెడల్
పి.అభిషిక్త్ – కాటా కూమిటే విభాగాల్లో సిల్వర్ మెడల్స్
సి.హెచ్.గౌతమ్ హర్ష – కాటా విభాగంలో సిల్వర్ మెడల్
పి.మోక్షజ్ఞ – కాటా విభాగంలో బ్రాంజ్ మెడల్

ఈ విజేతలను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభాప్రదర్శన చేసి పతకాలు గెలుచుకున్నందుకు వారిని ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే విద్యార్థు లకు ఆశీర్వాదాలుఅందించారు.
ఈ కార్యక్రమంలో బులియన్ మర్చంట్ అసోసియేషన్ సెక్రటరీ కొంకిమళ్ల మల్లు, కరాటే కోచ్ పూజ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# మాదారి కురువ ల సమస్యల పై కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ ను కలిసిన కర్నూల్ ఎంపీ

**కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**



మదాసి కురువ, మాదరి కురువ కులాలకు ఎస్సీ హోదా కల్పించి, తగిన కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయడంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం రోజు కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ, పార్లమెంటులోని కేంద్ర మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి కుల పత్రాల అవకాశ్యత గురించి వివరించి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కర్నూల్ ఎంపీ నాగరాజు మాట్లాడుతూ మదాసి కురువ, మాదరి కురువ కులాలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల కోసం కురువ సంఘాలు ఎన్నో ఏళ్లుగా పోరాటలు చేస్తున్నారని, ఎస్సీ హోదా లభించకపోవడంతో విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు పొందడంలో ఇబ్బందులకు ఎదురుకుంటున్నారని మంత్రి దృష్టి కి తీసుకెళ్లాన్నారు.. దీని పై స్పందించిన మంత్రి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు

# ఢిల్లీలో అంబేద్కర్ కు నివాళి అర్పించిన కర్నూల్ ఎంపీ

**కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**




రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బీ.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని బుధవారం కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా న్యూ ఢిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణంలో ఆయన చిత్ర పట్టానికి ఎంపీ పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా కర్నూల్ ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గొప్ప సంస్కర్త అయిన అంబేద్కర్ దేశానికి ఆదర్శవంతుడని కొనియాడారు... రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందన్న ఆయన, అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు

# రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టిన కారు

## కాల్వబుగ్గ వ్యక్తి వెంకటేశ్వర్లు మృతి

**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**






బుధవారం ఓర్వకల్ మండలం కాల్వబుగ్గ గ్రామంలో హైవేపై రోడ్డు దాటుతూ వెళుతున్న వ్యక్తులను కారు ఢీకొనింది పోలీసు వాళ్లకు తెలిసిన వెంటనే హుటా హుటిగా వెళ్లారు, రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొన్న కారు వ్యక్తి మృతి మృతుడు చనిపోయిన వ్యక్తి వివరాలు ( తెలుగు వెంకటేశ్వర్లు s/o ఎర్రన్న )%age 38 yకాల్వబుగ్గ విలేజ్ వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మిగతా వ్యక్తులను కర్నూల్ జనరల్ హాస్పిటల్ కు తరలించారు ఓర్వకల్ పోలీసు వాళ్ళు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు మిగతా వాళ్లను జనరల్ హాస్పిటల్ కు తరలించారు

# విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా

## - కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

### నేరాల నియంత్రణ, రహదారి భద్రత, సైబర్ అవగాహనపై కర్నూలు జిల్లాలో విస్తృత చర్యలు







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 10)**
జిల్లాలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడానికి 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసులకు ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువ అవుతూ, నేర నియంత్రణను పటిష్టం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.పోలీసులు ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిరంతరంగా పహారా, వాహన తనిఖీలు, ప్రజా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.
వాహనాల తనిఖీలు %-% అక్రమ రవాణాపై కఠిన చర్యలుఅనుమానాస్పద వాహనాలపై పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి అక్రమ రవాణాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.
సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహనసైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలకు సూచనలు అందిస్తున్నారు. తెలియని లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని, బ్యాంక్ సంబంధిత వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వొద్దని పోలీసులు సూచించారు.
రహదారి భద్రత నిబంధనల అమలురోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీసులు రహదారి భద్రతపై కఠిన చర్యలు చేపట్టారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి
కార్లలో సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలి
మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు
సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా
ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కిస్తే చర్యలు తప్పవు
అని అధికారులు హెచ్చరించారు.
అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమాచారం ఇవ్వండి
ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే డయల్ 112, డయల్ 100 లేదా సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం





**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం పాణ్యం నియోజకవర్గం లోని ప్రజల నుండి 60వేల సంతకాల పత్రాలను కల్లూరు అర్బన్ లో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి నివాసం నుండి నంద్యాల జిల్లా హెడ్ కోటర్కు బొలెరో వాహనంలో జెండా ఊపి సాగనంపిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, చంద్రబాబు వాటిని ప్రవేటీకరణ చేయడం దారుణంమని తెలిపారు.మోహన్ రెడ్డివైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.కోటి సంతకాల సేకరణ ఓ ఉద్యమం లా పాణ్యం నియోజకవర్గంలో చేశామని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం



వ్యతిరేకత ప్రజల్లో స్పష్టంగా కనిపించింది.
మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతికంగా ఈ పోరాటం చేశాం.
పాణ్యం 60 వేలమంది తో సంతకాల సేకరణ చేశాం.
15 సోమవారం గవర్నర్ కు అందిస్తాం.జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం ఈ నిర్ణయం.
యువతకు నిరుద్యోగ భృతి కోసం యువత మేలుకో కార్యక్రమం కూడా చేశాం.ఎన్నికల్లో 25లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు.
మా హయాంలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాము.
ప్రవేటు రంగం లో 22కెవి సబ్ స్టేషన్ లో వైస్సార్సీపీ చెందిన సానుభూతి పరులను తీసేసారు.
మంచీమందు మందు ఇచ్చి తాగండి అని చంద్రబాబు చెప్పడం సిగ్గుచేటు.కూటమి హయాంలో గ్రామల్లో మద్యం ఎరులై పరుతుంది.కాటసాని రాంభూపాల్ రెడ్డి పై అబండాలు వేయడం తగదు.వైస్సార్సీపీ నాయకులకు పనులు చేయొదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ప్రమాణం చేసిన వారే ఇలా మాట్లాడటం బాధాకరంకార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి,ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, మండల నాయకులు, యువజన విభాగం అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్మెంట్ అడగడం నేరమా

## అరెస్టులకు వైయస్సార్ విద్యార్థి విభాగం భయపడదు

## కటికె గౌతమ్ రాష్ట్ర అధికార ప్రతినిధి వైయస్సార్ విద్యార్థి విభాగం





**కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం,వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైత్యన్య అక్రమ అరెస్టుపై నిరసనకటికె గౌతమ్ , రాష్ట్ర అధికార ప్రతినిధి వైయస్సార్ విద్యార్థి విభాగంఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ వైయస్ఆర్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ను అడ్డుకుని అరెస్టు పై నిరసనగా రాష్ట్ర అధికార ప్రతినిధి కటికె గౌతమ్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని ఎస్వీ కూడలి లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేయడం జరిగింది.
సోమవారం తాడేపల్లిలోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నప్పటికీ.దాన్ని ఎలాగైనా భగ్నం చేయాలన్న పట్టుదలతో పోలీసులు విద్యార్థులపై జులుం చేయడం హేయమైన చర్య అని కూటమి పై కటికె గౌతమ్ మండిపడ్డారు.
ఈ సందర్భంగా వైయస్ఆర్ సీపీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధి కటికె గౌతమ్ మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం మరిచి అక్రమ అరెస్టులు కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఎద్దేవా చేశారు.
యువగళంలో నారలోకేష్ విద్యార్థులకు ఫీజు రీయింబర్మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు అక్రమ అరెస్టులు చేయించడం దుశ్చర్య అని కూటమి పై ధ్వజమెత్తారు.
తమ ఫీజు కోసం విద్యార్థులు స్వయంగా కూలీ పనులకు వెళుతున్న వాతావరణం ప్రపంచంలోనే ఎక్కడైనా చూసారా.అని కటికె గౌతమ్ నిలదీశారు. అటువంటి దౌర్భాగ్యకరమైన పరిస్తితులు ఏపీ అంతటా తాండవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైయస్ఆర్ సీపీ హయాంలో ఎప్పటికప్పుడే ఫీజు రీయింబర్స్‌మెంట్ నగదు నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాలో పడేవని.. గతేడాది ఎన్నికల కోడ్ రావడంతో జనవరి, ఫిబ్రవరి, మార్చికి సంబంధించిన డబ్బులు మాత్రమే ఆగిపోయాయని కటికె గౌతమ్ వివరించారు.
ప్రస్తుత కూటమి హయాంలో చూసుకుంటే.. ఈ డిసెంబర్ నాటికి మొత్తం రూ. 5,600 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉంటే ప్రభుత్వం విడుదల చేసింది కేవలం 700 కోట్లేనని ఆయన తెలిపారు. ఆ లెక్కన ఇంకా 4,900 కోట్ల బకాయి అట్లాగే పేరుకుపోయి ఉందని ఆయన వెల్లడించారు. ఇక వసతి దీవెన కింద జగనన్న ప్రభుత్వం ఏటా ఏప్రిల్ మాసంలో రూ. 1100 కోట్లు విడుదల చేసిందని. ఇంజనీరింగ్, డిగ్రీ చదివే విద్యార్థులకు ఏటా 20వేలు, పాలిటెక్నిక్ చదివే విద్యార్థులకు 15వేలు, ఐటీఐ విద్యార్థులకు 10వేలు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఇది కూడా 2024 ఏప్రిల్లో ఎన్నికల కోడ్ వలన ఆగిపోయినట్లు చెప్పారు. దీంతో 2025 ఏప్రిల్ నాటికి ఆ బకాయి రూ. 2,200 కోట్లకు చేరుకుందన్నారు. అవీ ఇవీ కలుపుకుంటే మొత్తం రూ. 7,100 కోట్ల రూపాయల మేర ఈ ప్రభుత్వం విద్యార్థులకు బాకీ పడిందని ఆయన తేల్చి చెప్పారు. ఆ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారని అడుగుతుంటే అక్రమ కేసులు పెడుతున్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులతో కొట్టిస్తున్నారు. దీనిపై విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో కూడా ఓపిక నశించి పోయిందనీ. ఉరుము ఉరుము కలిసి ఉప్పెనలా మారి కూటమి ప్రభుత్వాన్ని కట్టగట్టి బంగాళాఖాతంలో కలిపే లోగా వెంటనే బకాయిలు విడుదల చేయాలి అని విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కటికె గౌతమ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ స్టూడెంట్స్ యూనియన్ కర్నూలు నగర అధ్యక్షుడు అన్సార్ భాష ,కర్నూలు మండల అధ్యక్షుడు బోయ శ్రీధర్,కోట్ల మధు కుమార్,బోయ అశోక్ కుమార్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రాఘవేంద్ర నాయుడు, సిటీ ప్రెసిడెంట్ కంటు,సోషల్ మీడియా రాంబాబు,బండిమెట్ట మధు,తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలి: కలెక్టర్ డా. ఏ. సిరి

## వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంతో విస్తృత అవగాహన సృష్టించాలి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 10)**

జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖల సమన్వయం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసి, ప్రజల్లో సంపూర్ణ అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జరిగిన సమావేశంలో మహిళా–శిశు సంక్షేమ, పోలీస్, విద్య, మున్సిపల్, పంచాయతీ రాజ్, డీఆర్‌డీఏ తదితర శాఖల జిల్లా అధికారులు ప్రత్యక్షంగా పాల్గొనగా, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.






మూడు దశల్లో వంద రోజుల ప్రచారం

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద రోజుల ఈ ప్రచార కార్యక్రమాన్ని మూడు దశల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు.1వ దశ: నవంబర్ 27 %–% డిసెంబర్ 31పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో అవగాహన కార్యక్రమాలుబాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞకౌన్సిలింగ్, దుష్ప్రభావాల వివరణ

అన్ని విద్యాసంస్థల్లో పోస్టర్ల ప్రదర్శనడ్రాప్ అవుట్ రేటు తగ్గించి బాల్య వివాహాల నివారణప్రతి పాఠశాలలో మహిళా నోడల్ ఆఫీసర్ నియామకం2వ దశ: జనవరి 1 %–% జనవరి 31మసీదులు, చర్చిలు, దేవాలయాల మత పెద్దలతో సమావేశాలు వివాహాలు నిర్వహించే వారికి చట్టపరమైన చర్యలపై అవగాహన

18 ఏళ్లకు లోపే వివాహం జరిపే వారికి కఠిన చట్టపరమైన చర్యలు

3వ దశ: ఫిబ్రవరి 1 – మార్చి 8

గ్రామీణ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, మహిళా పొదుపు సంఘాల ద్వారా ఇంటింటా ప్రచారంగ్రామ సభలు, మానవ హారాలు, ప్రత్యేక సమావేశాలు సచివాలయాల్లో బాల్య వివాహాల రిజిస్టర్ నిర్వహణబాలికల వద్ద మహిళా పోలీసుల కాంటాక్ట్ నంబర్లు ఉంచేలా చర్యలుటీనేజ్ ప్రెగ్నెన్సీలపై ప్రత్యేక దృష్టి

కృష్ణగిరి, దేవనకొండ, ఎమ్మిగనూరు రూరల్ ప్రాంతాల్లో టీనేజ్ ప్రెగ్నెన్సీలు అధికంగా ఉన్నాయని, వాటిని అరికట్టేందుకు ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఆరోగ్య సమస్యలు, కుటుంబ%–%సామాజిక ప్రభావాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు.రవాణా శాఖ ద్వారా బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలపై ప్రచార పోస్టర్లను ప్రదర్శించేలా




సూచించారు.పోలీస్ శాఖ కూడా బాల్య వివాహాల నివారణలో పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతిజ్ఞ %ఐ% పోస్టర్ల ఆవిష్కరణ

సమీక్ష అనంతరం బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించిన ప్రత్యేక ప్రతిజ్ఞ చేయడంతో పాటు ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సంతక కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారుఅడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఐసిడిఎస్ పీడీ విజయ, డిటిసి శాంతకుమారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు జుబేదా బేగం, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, సోషల్ వెల్ఫేర్ డీడీ రాధిక, బిసి వెల్ఫేర్ అధికారి ప్రసూన, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.







# అడవులకు నిప్పు పెడితే యావ జీవిత శిక్ష




**శ్రీ సత్య సాయి(తలుపుల ), డిసెంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్):** మండల సమీపంలో గల సంకట వారి పల్లి గ్రామంలో ప్రముఖ పర్యావరణ వేత్త భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులతో, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిప్పు పెట్టడం నేరమని అటవీ చట్టం ప్రధానంగా భారత అటవీ చట్టం, 1927 ఇండియన్ ఫారెస్ట్ యాక్ట్ , ప్రకారం నేరంగా పరిగణించబడుతుందన్నారు. ముఖ్యంగా సెక్షన్ 26(1)(%ఱ%) కింద రక్షిత అడవులలో లేదా రక్షణ అడవులలో ఇది నిషేధం. వారికి జీవితం కారాగార శిక్ష విధింపబడుతుందని తెలియజేశారు. ఎందుకంటే మనిషి తప్ప సమస్త జీవరాసులు అడవులలో ప్రకృతిలో నివసిస్తాయని మనుషులు కూడా ప్రకృతి నుండి లభిస్తాయన్నారు.సహజ సంపదలైన అన్నము ప్రాణవాయువు నీళ్లు వాతావరణం తదితరాలు నష్టపోతామని తెలిపారు. కరువు నివారణకు ప్రజాదరణమైన ప్రభుత్వ నిధులను అధిక మొత్తంలో వెచ్చించాలని వారు తెలియజేశారు. అడవులను కాపాడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా. తలుపుల ఎంఈఓ. వెంకటరాముడు. గంగరాజు. శంకర. గుత్తా గోపాల్ సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ ప్రకృతిని అడవులను కాపాడుకొనుట మన అందరి బాధ్యతన్నారు. అందుకు కావాల్సిన ఫ్లెక్సీలు, అవేర్నెస్ ప్రోగ్రామ్స్ కల్పిస్తామని వారు తెలియజేశారు ఈ సందర్భంగా గ్రామ వీఆర్ఏ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సచివాలయ కానిస్టేబుల్ మాట్లాడుతూ అడవులు పరిసర ప్రాంతాలలో నిప్పు పెట్టకుండా చైతన్యం చేస్తామన్నారు. గ్రామ పాఠశాలలోని విద్యార్థులు ప్లకార్డులను పట్టుకొని అడవులను రక్షించుకుంటామని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులందరూ సహజ వనరులను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన తెలుగుదేశం సీనియర్ నాయకుడుఉమ్మల రాజు.





**ఓబులవారిపల్లి డిసెంబర్ 10 రిపబ్లిక్ న్యూస్.** ఓబులవారిపల్లి మండలం బిపి రాజు పల్లె పంచాయతీ పరిధిలోని కంసాలమ్మ ఎస్టి కాలనీలోని పేదలకు బొమ్మ వరం గ్రామానికి చెందిన రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మల రాజు సుబ్బరాజు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కాలనీలోనే సుమారు 50 మంది పేదలకు ఈ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది ఇటీవల కురిసిన ద్విత్వ తుఫాను కారణంగా కాలనీలో ఇల్లు దెబ్బ తిన్న గర్భవతులకు వృద్ధులకు వికలాంగులకు ఈదుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని ఉమ్మల రాజు సుబ్బరాజు తెలియజేశారు, పేద ప్రజలు కష్టాలలో ఉన్న సమయంలో తెలుగుదేశం వారికి ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.

# గడివేముల పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ

## ఫ్యాక్షన్, సమస్యాత్మకమైన గ్రామాలపై ప్రత్యక నిఘా

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యక చర్యలు తీసుకునేలా దిశ నిర్ధేశం

## జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్




**నంద్యాల క్రైం, డిసెంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని గడివేముల పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలు, లాకప్ గదులు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం స్టేషన్ రికార్డులు, జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్, సీసీటిఎన్ఎస్ పనితీరు, పెండింగ్ కేసుల వివరాలు మొదలగు రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిద కేసులలో పట్టుబడిన వాహన వివరాలు కేసుల స్థితిగతులపై ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలు, మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశిస్తూ సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణకు గ్రామాలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమస్యాత్మకమైన గ్రామాలపై ప్రత్యక నిఘా ఉంచి అక్కడ ఎలాంటి అల్లర్లు, గొడవలు జరుగకుండా ప్రత్యక శ్రేద్ధ తీసుకోవాలి. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, క్షుణ్ణంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. పాత నేరస్థులు, నేర చరిత్రగల వారు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. స్టేషన్ నందు 112 టోల్ ఫ్రీ నంబర్ కు ఉపయోగించే ట్యాబ్ లు,వాటిని సిబ్బంది ఉపయోగిస్తున్న పనితీరుపై ఆరా తీసి, బీట్ డ్యూటీలలో పోలీసులు తప్పనిసరిగా ఉపయోగించాలని పలు సూచనలు చేయడం జరిగింది.




# బిటి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభం

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం (రాప్తాడు),డిసెంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** ఆత్మకూరు మండల పరిధిలోని రంగంపేట సమీపం నుంచి వయా చెన్నమనాయుని కోట, తూముచర్ల మీదుగా తగరకుంట వరకు జరుగుతున్న 13.5కిలోమీటర్ల రోడ్డు పనులను బుధవారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు ఎంత వరకు వచ్చాయి.. ఎప్పటిలోగా పూర్తవుతాయన్న అంశాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ .... తూముచర్లలో అత్యాధునికి వర్మీ కంపోస్ట్ యూనిట్ ను పరిశీలించి.. అక్కడ జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ ఆదాయం పెంచేందుకు వర్మీ కంపోస్ట్ యూనిట్ లో మరింత మెరుగ్గా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడున్న ఒకటిన్నర ఎకరాల స్థలాన్ని సద్వినియోగం చేసుకుని వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం తగరకుంట నుంచి కట్టకింద తాండాకు వెళ్లే మార్గంలో రూ.86 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామస్థులకు మూడుసెంట్ల ఇంటి స్థలం కేటాయింపునకు సంబంధించి అధికారులతో చర్చించారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడి స్థల సేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించడం జరిగింది. అనంతరం తగరకుంట గ్రామంలో 24గంటల విద్యుత్ సరఫరా ఉండేలా ఆర్.డి.ఎస్.ఎస్ స్కీమ్ 3 ఫేస్ వ్యవస్థను ప్రారంభించారు. 63కెవీ ట్రాన్స్ ఫార్మర్లు 6, 100కెవి ట్రాన్స్ ఫార్మర్లు 6, 25కేవీ 3ట్రాన్స్ ఫార్మర్లను ప్రారంభించారు. ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతున్నామన్నారు. గ్రామ పంచాయతీల ఆదాయం పెంచే విధంగా కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో గుంతలు పడ్డ ఈ రోడ్ల పై కనీసం ప్యాచ్ లు వేసి ఉన్నా.. ఇన్ని రోజులు ఇబ్బంది పడేవారు కాదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకనే ఈ 13.4కిలోమీటర్లు మేర బిటి రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. రూ. 6కోట్ల 40లక్షల ఏఐఐబీ నిధులతో బిటి రోడ్డు, కల్వర్టుల నిర్మాణం



చేస్తున్నామన్నారు.ప్రస్తుతం 6కిలోమీటర్లు బి.టి రోడ్డు పూర్తి చేశామనీ మిగిలిన 7కిలోమీటర్లు బి.టి రోడ్డు, సి.సి రోడ్డు పనులు, 7పైప్ కల్వర్టులు, 2చెక్ డ్యామ్స్ పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే ఈ పనులు పూర్తి చేస్తాము. గత ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్థాయిలో రోడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు.

# విద్యా వైద్యానికి నిధులు కేటాయించండి

## ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించాలి

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

## ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి




**అనంతపురం వైద్యం, డిసెంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** విద్య వైద్య రంగాలకు నిధులు కేటాయించాలని వైయస్సార్సీపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గుంతకల్లు పట్టణంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైద్యాన్ని ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం ద్రోహం చేస్తోందని విమర్శించారు.ఇప్పటికే ఆరోగ్య శ్రీ నిధులు విడుదల చేయకపోవడం వలన ప్రైవేటు ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం నిరాకరిస్తున్నాయన్నారు. వివిధ ఆసుపత్రుల్లో డబ్బులు కట్టించుకొని వైద్యం చేస్తున్నారని, ఇదేంటని అడిగితే ప్రభుత్వం బకాయిలు చెల్లించడం లేదని సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో

వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూ.25 లక్షల పరిమితికి ఆరోగ్యశ్రీ పెంచితే, ఇప్పటి ప్రభుత్వం కేవలం రూ.5 లక్షల నిధులు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిని వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూ.20 కోట్ల రూపాయలతో కొత్త భవనాలు, వైద్య పరికరాలు, బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ సెంటర్ కేటాయించి అభివృద్ధి చేస్తే, ఈ కూటమి ప్రభుత్వం కనీసం మందులు, డాక్టర్లు కూడా కేటాయించకుండా నిర్లక్షం వహిస్తోందన్నారు.కనీసం వైద్యసిబ్బందిని కూడా పెంచలేని పరిస్థితిలో ఈ కూటమి ప్రభుత్వం ఉందన్నారు. వివిధ రకాల మందులు లేక, రోగులు బయట తెచ్చుకొని వైద్యం చేయించుకుంటున్నారని ఆరోపించారు.కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు నవీన్ , మేధావుల సంఘం పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు మద్దికెర ప్రతాప్, రఘురామ్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని

**18 నెలల విరామం తరవాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి**

**వైకాపా కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే**



విజయవాడ, **డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** సుదీర్ఘ విరామం తర్వాత క్రియాశీల గుడివాడ రాజకీయాల్లో మాజీ మంత్రి కొడాలి నాని ప్రత్యక్షమయ్యారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత పార్టీ కార్యక్రమంలో తొలిసారి పాల్గొన్నారు కొడాలి. ఎన్నికల్లో ఓటమి, అనారోగ్య సమస్యలతో దాదాపు 18 నెలలుగా ప్రత్యక్ష రాజకీయాలకు మాజీ మంత్రి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని.. గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆపై వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని ఉత్సాహంగా మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ సీఎం జగన్‌మోన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటుకు పునుకున్నారని కొడాలి నాని అన్నారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి చేయగా... మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పేద ప్రజలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ కుట్రను అడ్డుకునేందుకు మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారన్నారు. ÷ూము తలపెట్టిన ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని చెప్పారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తాము సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు.

-------


# పంచాయితీ అభివృద్ధి అధికారిగా కార్యదర్శులు

**డిప్యూటి సిఎం పవన్‌కు ఉద్యోగుల కృతజ్ఞతలు**

అమరావతి,డి**డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాఖాపరమైన సమస్యలను ఉద్యోగులు, అధికారులు పవన్‌కు వివరించారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులుగా మార్చడంపై వారు కృతజ్ఞతలు తెలిపారు. డీడీవో వ్యవస్థ ఏర్పాటును స్వాగతించారు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులు లభించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులను సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని కోరారు. గ్రామ సచివాలయ ఉద్యోగులను పంచాయతీ విభాగం నుంచి వేరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్‌శాఖలోనే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పెట్టడం సరికాదని పవన్ దృష్టికి తీసుకెళ్లారు. జోనల్ వ్యవస్థలో కొన్ని ఉద్యోగాల పదోన్నతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన ముందు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, రేవు ముత్యాలరాజు తదితరులు పాల్గొన్నారు.

-----

# విశాఖలో జెన్ జెడ్ పోస్టాఫీస్




విశాఖపట్నం,జ: నేటి తరం యువతను పోస్టాఫీస్‌కు కనెక్ట్ చేసేలా విశాఖలోని ఏయూలో జెన్ జెడ్ పేరుతో పోస్ట్ ఆఫీస్ ప్రారంభమైంది. జెన్ జెడ్‌లో ఫ్రీ వైఫై సౌకర్యం, టెలివిజన్, సృజనాత్మకమైన ఆలోచనలు వ్యక్తం చేసేలా రూపకల్పన చేశారు. పోస్టాఫీస్ సేవలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సులభంగా తెలుసుకోవచ్చు. నేటితరం యువతకు మరింత చేరువకావాలనే ఉద్దేశంతో జెన్ జెడ్ పోస్టాఫీస్‌ను ఏర్పాటు చేశామని పోస్టుమాస్టర్ సతీష్ వెల్లడించారు.

-----

# ఎన్టీఏ ఎంపిలకు నేడు మోడీ విందు

**ఉభయ సభల్లో వ్యూహంపై చర్చించే అవకాశం**



న్యూఢిల్లీ, **డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):**ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్డీయే భాగస్వామ్య పార్టీల ఎంపీలకు తన నివాసంలో ప్రత్యేక విందు ఇవ్వనున్నారు. గురువారం సాయంత్రం 6.30 గంటలకు ఈ విందు సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున ఉభయసభల్లో పరస్పర సహకారం, భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని పటిష్టం చేయడంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. ఎన్డీయే విస్తృత ఎజెండా, ప్రస్తుత సమావేశాల్లో ప్రభుత్వ ఎజెండాపై ప్రధాని ఈ సమావేశంలో ఎంపీలతో ప్రస్తావిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ పక్రియ అంశం కూడా విందు సమావేశంలో ప్రస్తావ-నకు రావచ్చని తెలుస్తోంది. సీనియర్ మంత్రులు, ఎ÷-లోర్ లీడర్లు, భాగస్వామ్య పార్టీల ఎంపీలు ఈ విందులో పాల్గొంటారు. పశ్చిమబెంగాల్, తమిళనాడు, అసోంలో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల కోసం అనుసరించాల్సి వ్యూహంపై కూడా ఎన్డీయే భాగస్వాములతో చర్చించే అవకాశం ఉందని అంటున్నారు. శ్చిమబెంగాల్‌లో ఇప్పటికే పార్టీ సంస్థాగత కార్యక్రమాలను బీజేపీ ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా డిసెంబర్ 20న పశ్చిమబెంగాల్‌లో ప్రధాని పర్యటిస్తారని, నడియా జిల్లాలో పబ్లిక్ ప్రోగ్రాంలో పాల్గొంటారని తెలుస్తోంది. ఈ సందర్భంగా బీజేపీ బెంగాల్ నాయకత్వంతో వ్యూహాత్మక సమావేశాలను కూడా మోదీ నిర్వహించనున్నారు. సంస్థాగత సన్నద్ధతను సమీక్షించనున్నారు. వచ్చే ఏడాది జనవరిలో పశ్చిమబెంగాల్‌లో నాలుగు నుంచి ఆరు పరివర్తన్ యాత్రలు నిర్వహించేందుకు కూడా బీజేపీ సన్నాహాలు చేస్తోంది. మోదీ స్వయంగా ఒక యాత్రలో పాల్గొంటారు.

# నంద్యాల- గుంతకల్లు మధ్య పగటి పూట రైళ్లు నడపండి.

**ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ ను కలుపుతూ నంద్యాల నుంచి కర్నూలుకు (బేతంచెర్ల- దుపాడు మధ్య) కొత్త రైలు మార్గం త్వరగా చేపట్టండి.**

**పార్లమెంట్ లో నంద్యాల రైల్వే సమస్యలపై గళ్లమెత్తిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**నంద్యాల డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల నుంచి గుంతకల్లుకు పగటి పూట రైళ్లు నడపాలనీ, నంద్యాల నుంచి వయా బేతంచెర్ల మీదుగా ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ ను కలుపుతూ కర్నూలు (దుపాడు) వరకు కొత్త రైలు మార్గం వేయాలని బుధవారం పార్లమెంట్ లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గలమెత్తారు. నంద్యాల నుండి గుంతకల్లు వైపు నాలుగు రైళ్లు ఉన్నాయనీ, ఆ నాలుగు రైళ్లు చాలా విచిత్రమైన సమయాల్లో ప్రయాణిస్తాయనీ, అన్ని రైళ్లు అర్ధరాత్రి 12:55, 1:30, 2:20, రాత్రి 8:20కి ఒక రైలు ఉందనీ, కాబట్టి రోజువారీ రైలు ప్రయాణికులు, విద్యార్థులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళేవారు రైలులో ప్రయాణించే వేలాది మంది ఉన్నారనీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి దయచేసి ఈ మార్గానికి చాలా ఉపయోగకరంగా ఉండే రోజువారీ పగటిపూట మెమో రైలు లేదా ప్రయాణీకుల రైలును అందించమని అభ్యర్థిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ ను కోరారు.పార్లమెంట్ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ సమాధానం ఇస్తూ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి




అడిగిన నంద్యాల, గుంతకల్లు మధ్య ఎంపీ శబరి నియోజకవర్గంలో పగటిపూట రైలు లేకపోవడం గురించి ఒక నిజమైన సమస్యను లేవనెత్తారనీ, నేను ఇది పరిశీలించాను. నంద్యాలలోని నిర్వహణ సౌకర్యాలకు సంబంధించి సాంకేతిక సమస్యలు ఉన్నాయని, గుంతకల్లులో ఐసిఎఫ్ కోచ్ ల కోసం కొంత నిర్వహణ సౌకర్యం ఉందని, కానీ నంద్యాలలో నిర్వహణ సౌకర్యం లేదని. కాబట్టి, కొంత పరిష్కారాన్ని కనుగొనమని, ఈ సమస్యను పరిష్కరించే మార్గాన్ని కనుగొనమని నేను రైల్వే నిపుణులు బృందాన్ని కోరాననీ, ఇక్కడ. నేను ఫీల్డ్ అధికారులతో కూడా త్వరలో వివరంగా చర్చిస్తానని, వీలైనంత త్వరలో పరిష్కారం కనుగొనబడిన వెంటనే, నేను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి తెలియజేస్తానని కేంద్ర రైల్వే శాఖ మంత్రి హామీ ఇచ్చారు.అలాగే నంద్యాల నుంచి కర్నూలు కు కొత్త రైలు మార్గం ఏర్పాటు చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ లో రెండవ ప్రశ్నగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం నంద్యాల నుండి డోన్ మీదుగా కర్నూలుకు రైలు మార్గం దాదాపు 130 కిలోమీటర్ల దూరం ఉందని, నంద్యాల నుండి వయా బేతంచెర్ల మీదగా ఓర్వకల్లు పారిశ్రామిక హాబ్ ను కలుపుతూ (దుపాడు ) కర్నూలు వరకు కొత్త రైలు మార్గం నిర్మిస్తే 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని, ఈ కొత్త రైలుకు 2023 లోనే డి పి ఆర్ నమోదు చేసి, వాస్తవానికి మంజూరు దశలో ఉందని, ఈ సమస్య పరిష్కారం చేసి కొత్త రైలు మార్గం వేయాలని పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీవైష్టవ్ దృష్టికి తెచ్చారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఓర్వకల్లును పారిశ్రామిక హాబ్ గా ప్రకటించి అవసరమైన నిధులు, భూమి కేటాయించిందని, కాబట్టి, డీపీఆర్ కు నిధుల కేటాయింపు చేసి నంద్యాల నుంచి వయా బేతంచెర్ల మీదుగా కర్నూలుకు కొత్త రైలు మార్గం పూర్తి చేయాలని పార్లమెంట్ లో కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెచ్చారు.

# నంద్యాల పార్లమెంట్ పరిధిలోని పెండింగ్ రైల్వే ప్రతిపాదనల ఆమోదించండి

**- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి.**

**నంద్యాల జిల్లా డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన పెండింగ్ రైల్వే ప్రతిపాదనల ఆమోదం కోసం అత్యవసరమని బుధవారం సాయంత్రం న్యూ ఢిల్లీ లోని రైల్వే మంత్రి కార్యాలయంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ కు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సమస్య వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రైల్వే బోర్డులో ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్న అనేక ముఖ్యమైన రైల్వే ప్రతిపాదనలపై మీ జోక్యం కోరుతున్నామని, . ఈ ప్రతిపాదనలు నంద్యాల, కర్నూలు, కడప, విశాలమైన రాయలసీమ ప్రాంత ప్రజలకు చాలా ముఖ్యమైనవనీ, వీటిని సకాలంలో అమలు చేయడం వల్ల ప్రాంతీయ కనెక్టివిటీ, అభివృద్ధి బాగా పెరుగుతుందన్నారు.

పురోగతి కోసం ఎదురుచూస్తున్న అతి ముఖ్యమైన ప్రాజెక్టులలో ఒకటి దూపాడు-బేతంచెర్ల కొత్త రైల్వే లైన్, దీని పొడవు 47.61 కి.మీ.. 09.06.2023న మంజూరు చేయబడిన తుది స్థాన సర్వే ఇప్పటికే పూర్తయిందనీ, వివరణాత్మక అంచనా, %ణూ=% ప్రస్తుతం ప్రక్రియలో ఉన్నాయని, ఈ మార్గం కర్నూలు, నంద్యాల జిల్లాల మధ్య కీలకమైన లింక్‌గా పనిచేస్తుందన్నారు.

ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్‌ను బలోపేతం చేస్తుంద, రాయలసీమ ప్రాంతంలో సరుకు రవాణాను పెంచుతుందని, డోన్ వద్ద లోకో రివర్సల్‌ను తొలగిస్తుందని, నంద్యాల, కర్నూలు మధ్య ప్రయాణ దూరాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, నిధుల ముందస్తు కేటాయింపు, పరిపాలనా అనుమతి ఈ ప్రాంతం యొక్క ఆర్థిక, చలనశీలత అవసరాలకు ఎంతో ప్రయోజనం



చేకూరుస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రైల్వే మంత్రి కి వివరించారు.

సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్, రైల్వే బోర్డు ఆమోదం కోసం సౌత్ వెస్టన్ రైల్వే, సదరన్ రైల్వేతో పరస్పరం అంగీకరించిన అనేక ప్రతిపాదనలను సమర్పించిందని. వీటిలో నర్సాపూర్-గుంటూరు డైలీ ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరు-ధోన్ ఎక్స్‌ప్రెస్‌తో ధర్మవరం వరకు విలీనం చేయడం, పొడిగించడం ఉన్నాయని, ఇది చివరకు రాయలసీమ, విజయవాడ మధ్య రెండు దిశలలో చాలా కాలంగా ఎదురుచూస్తున్న పగటిపూట కనెక్టివిటీని అందిస్తుందన్నారు.

హిందూపూర్ వరకు, ఇది తూర్పు- పశ్చిమ ప్రయాణ కారిడార్లను మరింత బలోపేతం చేస్తుందని, రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతాల ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుస్తుందని, అదనంగా, గుంటూరు-తిరుపతి ఎక్స్‌ప్రెస్ టెర్మినల్‌ను మచిలీపట్నం-తిరుచిరాపల్లి-మచిలీపట్నం వరకు విస్తరించడం, మార్చడం అనే ప్రతిపాదన, మచిలీపట్నం-విశాఖపట్నం సర్వీస్‌తో అనుసంధానించబడి, అరుణాచలం, కాణిపాకానికి ప్రయాణించే యాత్రికులకు కనెక్టివిటీని బాగా మెరుగుపరుస్తుందని, అదే సమయంలో పర్యాటకం, ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుందన్నారు.

చామరాజనగర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను నంద్యాల వరకు పొడిగించాలనే మరో అభ్యర్థన ఉందని, ఎందుకంటే ప్రస్తుతం నంద్యాల, కడప జిల్లాల నుండి మైసూరు వైపు ప్రత్యక్ష కనెక్టివిటీ లేదుని, ఈ పొడిగింపు కర్ణాటకకు క్రమం తప్పకుండా ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపార ప్రయాణికులు, యాత్రికులకు గణనీయమైన అంతరాన్ని పరిష్కరిస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

మా అన్ని ప్రతిపాదనలకు రైల్వే బోర్డు ఆమోదాలను వేగవంతం చేయడానికి, దూపాడు-బేతంచెర్ల కొత్త రైల్వే లైన్‌కు అవసరమైన నిధులను త్వరగా మంజూరు చేయడానికి మీ జోక్యం చేసుకోవాలని కోరుతున్నానని, పరిణామాలు ప్రాంతీయ కనెక్టివిటీని బాగా మారుస్తాయని, నంద్యాల చుట్టుపక్కల జిల్లాల ప్రజల దీర్ఘకాల ఆకాంక్షలను నెరవేరుస్తాయని,

రాయలసీమ అభివృద్ధికి మీరు అందిస్తున్న మద్దతు, నిబద్ధతకు నా నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎంతో కృతజ్ఞులై ఉంటారని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలి

**సకాలంలో విధులకు హాజరు కావాలని సచివాలయ సిబ్బందికి సూచించిన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 10)**

ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని సచివాలయ సిబ్బందిని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు. బుధవారం ఆయన ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామ సచివాలయం మరియు సక్షం అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

సచివాలయంలో మూమెంట్ రిజిస్టర్, హాజరు పట్టిక, వివిధ రికార్డులను సమగ్రంగా పరిశీలించిన జేసీ, సిబ్బంది హాజరు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై ఆరా తీశారు. సిబ్బంది తప్పనిసరిగా సకాలంలో విధులకు హాజరవ్వాలని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలని, సేవలకు పెండింగ్ లేకుండా ప్రాధాన్యతతో క్లియర్ చేయాలని సూచించారు.

తరువాత అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్, పిల్లలకు అందుతున్న ఆహారం, పోషణ ప్రణాళికల అమలు, పోషణ యాప్ రికార్డులు, హాజరు సమాచారం, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. పిల్లలకు తప్పనిసరిగా సరైన పోషకాహారం అందించాలి, అంగన్వాడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి, గర్భిణీ స్త్రీలకు టేక్ హెూమ్ రేషన్‌ను ఏ లోపాలు లేకుండా అందించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.



# విభిన్న ప్రతిభావంతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

-సమస్యల పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్

-విభిన్న ప్రతిభావంతులు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలి -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** విభిన్న ప్రతిభావంతులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా రాణించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో 66వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఛైర్మన్ గడుపూటి నారాయణ స్వామి, ఉమ్మడి జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారి రయిజ్ ఫాతిమా, డిఆర్డిఎ పీడీ శ్రీధర్ రెడ్డి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కళ్యాణి, జిల్లా నైపుణ్య అధికారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సాధారణ ప్రజానీకం – విభిన్న ప్రతిభావంతులు అనే తారతమ్యం లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరు సమాన అవకాశాలతో ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. డిసెంబరు 3న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విభిన్న ప్రతిభావంతుల శ్రేయస్సు కోసం 'ఇంద్రధనస్సు' పథకాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. విభిన్న ప్రతిభావంతులలో అపారమైన ప్రతిభ ఉందని, దాన్ని సరైన దారిలో వినియోగించుకుంటే జీవితంలో మరింత ఎత్తులకు చేరుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. విద్యాపరమైనా, క్రీడాపరమైనా వారికి ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్న ఫలితంగా అంధుల క్రికెట్ టోర్నమెంట్లలో రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు అద్భుత ప్రదర్శనలు ఇస్తున్నారని తెలిపారు. ఈ స్థాయికి తీసుకొచ్చేందుకు పాత్ర వహించిన తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ భర్తీ, రెగ్యులర్ నియామకాల్లో వారికి ప్రాధాన్యం కల్పించాలన్న విజ్ఞప్తిపై పరిశీలన జరుగుతుందని చెప్పారు. భవిత కేంద్రాలకు వచ్చే చిన్నారుల తల్లిదండ్రులకు నైపుణ్య శిక్షణలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రైవేట్ కంపనీలు నిర్వహించే జాబ్ మేళాల్లో విభిన్న ప్రతిభావంతులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఉద్యోగుల్లో బదిలీల విషయంలో పారదర్శకత పాటిస్తామని, సర్టిఫికెట్ పునఃమూల్యాంకన కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరచూ రావాల్సి వస్తున్న సమస్యను దృష్టిలో ఉంచుకొని గ్రౌండ్ ఫ్లోర్‌లోనే కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహించి, అందులో వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే విన్న ప్రతిభావంతుల సమస్యలను కూడా ప్రత్యేక దృష్టితో పరిశీలిస్తామని భరోసా ఇచ్చారు. సంబంధిత శాఖ సిబ్బంది పిజిఆర్ఎస్ వద్దే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ సచివాలయాలకు వెళ్లే విభిన్న ప్రతిభావంతులకు వేగంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఉద్యోగిగా పనిచేస్తున్న వారికి ఫీల్డ్ సర్వే బాధ్యతల నుంచి మినహాయింపు కల్పించే అవకాశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి గృహం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం 'హౌస్ ఫర్ ఆల్' పథకాన్ని ప్రారంభించిందని, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని దేవాదాయ శాఖ భూమిలో కేటాయించిన 450 ప్లాట్ల సమస్యను త్వరితంగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రత్యేక సెలవులు, ప్రత్యేక వాష్‌రూమ్స్, ర్యాంపులు ఏర్పాటు వంటి అంశాలపై కూడా త్వరిత చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఛైర్మన్ గడుపూటి నారాయణ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రారంభించిన 'ఇంద్రధనస్సు' పథకంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, టిడ్కో గృహాల్లో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయింపు, సబ్సిడీ రుణాలు, ఎంపిటిసి/జడ్పిటిసి పదవుల్లో రిజర్వేషన్, ప్రతి జిల్లాలో దివ్యాంగ భవన్ ఏర్పాటు వంటి వరాలు ఉన్నట్లు తెలిపారు. నెలకు రు.6,000 పెన్షన్, దయాలసిస్ పేషంట్లకు రు.10,000, మంచానికే పరిమితమైన వారికి రు. 15,000 మొదటి తేదీన అందజేస్తున్నట్లు వివరించారు. తదుపరి విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులు మస్తాన్ వలి, మహేశ్వర్ రెడ్డి, లక్ష్మీ ఓబులేసు, సుబుల్ భాష, రమణయ్య, బాలసుబ్బయ్య, గంగాధర్, నాగన్న, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, రామకిషోర్, మరియా దాస్, సుధాకర్, జహీరుద్దీన్, గురుమూర్తి, రంగస్వామి, డా.గ్రేస్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమం ముగింపులో ఉత్తమ సేవలు అందించిన విభిన్న ప్రతిభావంతుల ఉద్యోగులను మొమెంటో, శాలువాలతో కలెక్టర్ మరియు ఛైర్మన్ సత్కరించారు. అనంతరం రాష్ట్ర ఛైర్మన్‌ను విన్న ప్రతిభావంతులు శాలువాతో ఘనంగా సత్కరించారు. నవజీవన్ చెవిటి పిల్లల సంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించారు.

## కిసాన్ మోర్చా జిల్లా నూతన కమిటీ ప్రకటన

### - జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి



**బండి ఆత్మకూరు, డిసెంబర్ 10,( రిపబ్లిక్ న్యూస్):-** నంద్యాల జిల్లా బిజెపి కిసాన్ మోర్చా నూతన జిల్లా కార్యవర్గ ఏర్పాటు చేసినట్లు కిసాన్ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు బిజ్జం వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు అనుమతితో రాష్ట్ర కిసాన్ మోర్చా పెద్దల ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా నూతన కమిటీ 40 మంది సభ్యులతో నియమించడం జరిగిందన్నారు. ఈ జిల్లా కమిటీలో పదాధికారులు ఇద్దరు, జనరల్ సెక్రటరీలు ఆరుగురు, వైస్ ప్రెసిడెంట్లు ఆరుగురు, సెక్రటరీలు ఆరుగురు,ఒక్కరు ట్రెజరర్ గా ఎన్నుకోవడం జరిగింది. అలాగే 25 మంది జిల్లా కార్యవర్గ సభ్యులను నియమించినట్లు బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తెలిపారు. బీజేపీ కిసాన్ మోర్చా నంద్యాల జిల్లా పూర్తికమిటీనీ సమర్థత, నిబద్దత కల్గిన నాయకులను నియమించడం జరిగిందన్నారు. అందరూ సంఘటితంగా సమన్వయంతో రైతుల పక్షాన నిలబడి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సమస్యలపై పోరాడలన్నారు.రైతు పథకాలపై అవగాహన చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్ది దారులకు అందేలా చేయాలన్నారు. భారతీయ జనతా పార్టీని రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఎవరికివారు తమ నాయకత్వ పటిమను నిరూపించుకోవాలని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోరారు.

## యువకుడు ఆత్మహత్య



**బండి ఆత్మకూరు, డిసెంబర్ 10,( రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో ఒక యువకుడు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాగేశ్వరమ్మ కుమారుడు ఆది ఈశ్వర్ 22 అనే యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఇంట్లో తల్లితో కలిసి ఉంటున్న ఆది ఈశ్వర్ గౌండ పని చేసి జీవనం సాగించేవారు. ఈ క్రమంలో యువకుడికి ఇటీవల కుటుంబ పెద్దలు బేతంచెర్ల గ్రామానికి చెందిన ఒక యువతితో పెళ్లి నిశ్చయించి నిశ్చితార్థం కూడా పూర్తి చేశారు. అయితే ఉన్నఫలంగా ఆ యువకుడు ఆత్మహత్యకు పాల్పడటం వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. పెళ్లీడుకొచ్చిన కొడుకు బలవన్మారానికి పాల్పడటంతో యువకుడి తల్లి,బంధువులు రోధిస్తున్న తీరు అందరిని కలిచి వేసింది.ఇదిలా ఉండగా గత కొన్ని ఏళ్ల క్రితం యువకుడి తండ్రి మధు కూడ ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. అయితే ప్రస్తుతం ఆది ఈశ్వర్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ పంట మార్పిడి పద్ధతులను ప్రోత్సహించాలి

వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించండి -జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, భూమి ఆరోగ్య సంరక్షణ, ప్రకృతి వనరుల సుస్థిర వినియోగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా "ధర్తీ మాత బచావో అభియాన్" కార్యక్రమం ద్వారా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ధర్తీ మాత బచావో అభియాన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, యాగంటిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా. ధనలక్ష్మి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడంతో పాటు మట్టి ఆరోగ్యాన్ని కాపాడే శాస్త్రీయ పద్ధతుల వైపు రైతులు మళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రసాయనిక ఎరువుల అధిక వినియోగం మట్టి సారాన్ని హరింప చేయడమే కాకుండా, పంటల నాణ్యతను దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. దశలవారీగా రసాయనిక ఎరువుల వినియోగం తగ్గిస్తూ సహజ ఎరువులను ప్రోత్సహించాలన్నారు. ఇవి రైతులకు ఖర్చులు తగ్గించడమే కాకుండా, దీర్ఘకాలికంగా మెరుగైన దిగుబడులు అందిస్తాయని తెలిపారు. వరి, మొక్కజొన్న వంటి వరస పంటలతో పాటు పంట మార్పిడి పద్ధతులు అనుసరించడం ద్వారా మట్టిలో పోషకాలు సమతుల్యమవడంతో పాటు పురుగుమందుల అవసరం తగ్గి భూమి సారవంతం అవుతుందని ఆమె వివరించారు. ఈ విషయంపై రైతు సేవా కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు నిరంతరంగా నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం అత్యవసరమని పేర్కొంటూ, డ్రోన్ టెక్నాలజీ ద్వారా పురుగుమందులు, ద్రవ ఎరువులు ఖచ్చితత్వంతో, తక్కువ సమయంలో, తక్కువ వ్యయంతో ప్రయోగించవచ్చని కలెక్టర్ అన్నారు. డ్రోన్ సేవలకు సంబంధించిన ప్రభుత్వ ప్రోత్సాహకాలు, శిక్షణలు, సబ్సిడీల వివరాలను ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా, మండల స్థాయిల్లో డ్రోన్ డెమో కార్యక్రమాల సంఖ్యను పెంచాలన్నారు. ప్రతి వ్యవసాయ అధికారి హార్డ్‌వర్క్‌తో పాటు స్మార్ట్‌వర్క్ కూడా ప్రదర్శించాలని, చేసిన పని క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపించాలన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల స్థాయిలో ర్యాంకింగ్ విధానాన్ని అమలు చేసే అవకాశాలు ఉన్నందున, ప్రతి అధికారి తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. జిల్లాలో సాగు చేసిన పంటలు రైతులకు సరైన ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## హక్కులు లేని మనిషి బానిసతో సమానం

### - సెట్కూరు సీఈఓ డా. వేణు గోపాల్.




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** యువజన సంక్షేమ శాఖ, సెట్కూరు ఆధ్వర్యంలో SVR ఇంజనీరింగ్ కళాశాల, అయ్యలూరు, నంద్యాల లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంలో సెట్కూరు సీఈఓ డా. వేణు గోపాల్ మాట్లాడుతూ, మనిషి స్వతంత్రంగా జీవించేందుకు హక్కులు అనివార్యమని, హక్కులు లేని మనిషి బానిసలా ఉన్నట్లేనని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి వ్యక్తి వివక్ష లేకుండా సమాన హక్కులతో జీవించాలని ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10న పారిస్‌లో సభ్య దేశాలంతా ఓ కీలక ఒప్పందంపై సంతకం చేసినట్లు గుర్తుచేశారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొంటున్నారు అని తెలియజేశారు. మన దేశానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ హన్సా జీవరాజ్ మెహతా సహా వివిధ దేశాల మేధావులు కలిసి మానవ హక్కుల సార్వజనీన ప్రకటనను రూపొందించారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఒక ముఖ్య అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని ఐక్యరాజ్యసమితి అమలు చేస్తుండగా, ఈ సంవత్సరం "మానవ హక్కులు, మన రోజువారీ అవసరాలు" అనే నినాదంతో వివిధ కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ భారతదేశంలో మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993లో ఆమోదించబడినదని, ఆ చట్టాన్ని 2006 లో సవరించి మార్పులు చేసినట్లు, మానవ హక్కుల పరిరక్షణకు సంబంధించి ఇండియా మానవ హక్కుల కమిషన్ బాధ్యత వహిస్తున్నదని వివరించారు. మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యతగా వెల్లడించారు. కళాశాల ఛైర్మన్ శ్రీ వెంకట రామి రెడ్డి గారు మాట్లాడుతూ మానవ హక్కుల గురించి తెలుసుకోవడమే కాదు, వాటిని సద్వినియోగ పరుచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, హక్కుల గురించి తెలుసుకుంటేనే అన్యాయాన్ని ప్రశ్నించే తత్వం అలవడుతుందని తెలిపారు. తదుపరి మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ప్రసంగ, వ్యాస రచన పోటీలను నిర్వహించిన విజేతలకు మెమెంటో మరియు ప్రశంసా పత్రాలు బహుకరించడమైనది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ హరి ప్రసాద్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి భాస్కర్ రావు, సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రజల సంతృప్తి స్థాయిని మరింత మెరుగుపరచాలి

క్షేత్రస్థాయిలో సేవల నాణ్యత పెంపు పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ (ప్రజల సంతృప్తి స్థాయి) పై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డీఆర్వో రాము నాయక్, సర్వే ఏడి రామ్మోహన్, పిజిఆర్ఎస్ ప్రత్యేకాధికారి ఉమామహేశ్వరి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజల నిజమైన అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు ఐవిఆర్ఎస్, వాట్సాప్ గవర్నర్స్, క్యూఆర్ కోడ్ వంటి మూడు విభిన్న మాధ్యమాల ద్వారా ఫీడ్‌బ్యాక్ సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. రెవెన్యూ, రీ-సర్వే, పిజిఆర్ఎస్, గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు చేరుతున్న సేవల నాణ్యతను ప్రభుత్వం క్రమం తప్పకుండా పరిశీలిస్తోందని వివరించారు. ప్రజలకు అందే సేవలపై ఎటువంటి లోపాలు లేకుండా, ఆలస్యం చేయకుండా, ప్రతి శాఖ అధికారి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పనితీరును అంచనా వేయడానికి థర్డ్ పార్టీ ధృవీకరణ కూడా జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. ప్రజల సంతృప్తి ప్రభుత్వ పనితీరుకు ప్రతిబింబం కాబట్టి, ప్రతి విభాగం మరింత చురుకుదనం, పారదర్శకతతో పని చేసి, సేవల నాణ్యతను మరింతగా పెంచాలని సూచించారు. అనంతరం ప్రజా అభిప్రాయం సేకరణ కోసం రూపొందించిన ప్రశ్నావళిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి, అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

## వేగవంతంగా ఎంఆర్ సీ భవన నిర్మాణ పనులు

### నాణ్యతతో భవన నిర్మాణ పనులులి -రూ. 53 లక్షలతో పనులు నిర్మాణం

### -ఎంఆర్సి భవన నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ బ్రహ్మం నాయక్..




**నంద్యాల డిసెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్):-** నంద్యాల పట్టణంలోని నూనెపల్లె సమీపంలో రూ. 53 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న ఎం ఆర్ సి భవన నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని నంద్యాల మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మం నాయక్ తెలిపారు. బుధవారం జరుగుతున్న ఎంఆర్సి భవన నిర్మాణ పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రహ్మం నాయక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉన్న ఎం ఆర్ సి కార్యాలయం గురించి ఉన్నత అధికారులకు తెలియపరచామని, ప్రస్తుత ప్రభుత్వంలో వెంటనే స్పందించిన మంత్రి, జిల్లా కలెక్టర్, డిఈఓ, మున్సిపల్ కమిషనర్ లు నూతన ఎంఆర్సి భవనానికి రూ. 53 లక్షలు నిధులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. ఆ నిధులతో నిర్మాణ పనులు నాణ్యత గా, వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. నూతన ఎంఆర్సి భవన నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని ఎం ఈ ఓ బ్రహ్మం నాయక్ తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# హామీలు ఇవ్వను... అభివృద్ధి చేసి చూపిస్తా

## - సొసైటీ చైర్మన్ గా ఎంత చేశాను ప్రజలకు తెలుసు - 24 గంటలు ప్రజలకు అందుబాటులో

### - ముధు మాణిక్యం బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రమేష్






**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 10( రిపబ్లిక్ న్యూస్)**
నా వెనుక మంత్రి ఉన్నాడు.... కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా.. అని హామీ ఇవ్వను... కచ్చితంగా పంచాయతీ కి వచ్చే నిధులతో పాటు వివిధ పద్ధతుల కింద వచ్చే నిధులతో గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసి చూపిస్తా అని పుల్కల్ మండలం ముధు మాణిక్యం గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పడమటి రమేష్ స్పష్టం చేశారు. తనకు రాజకీయంగా ఉన్న సంబంధాలతో పాటు జిల్లా స్థాయి అధికారులతో కొట్లాడి గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులను తీసుకువచ్చే బాధ్యత నాది అంటున్నారు. తాను సొసైటీ చైర్మన్ కాకముందు సొసైటీలో నిధులు ఎంత ఉండేది... తాను చైర్మన్ గా అయ్యాక ఐదేళ్ల కాలంలో ఐదు కోట్ల వరకు ఈ జరకాలుగా అమ్మకాలు నిర్వహించి కమిషన్ రూపంలో తీసుకువచ్చానని... ఆ నిధులతో రైతులకు అనుకూలంగా ఉండేందుకు గోదాం నిర్మాణం చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ఆదర్శ సొసైటీగా ముది మాణిక్యమును నిలిపిన ఘనత తనకు రైతులు అవకాశం ఇవ్వడంతోటే సాధ్యమైంది అన్నారు. ఈసారి గ్రామ అభివృద్ధి కోసం తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే జిల్లాలోని నెంబర్ వన్ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన గ్రామంగా మధు మాణిక్యమును తీర్చి దిద్దుతానన్నారు. ఎక్కడో వివిధ ప్రాంతాల్లో ఉండే నాయకులకు ఓట్లు వేయడం కన్నా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే వారికి ఓటు వేస్తే ప్రజలకు సకాలంలో అవసరమైన సేవ చేసే అవకాశం ఉంటుంది. తన ప్రత్యర్థి అభ్యర్థి సంగారెడ్డిలో నివాసం ఉంటే గ్రామంలో ఏం జరుగుతుందో ఎలా తెలుస్తుంది అని ప్రశ్నించారు. అతనిది అధికార పార్టీ కాకపోయినా అభివృద్ధిలో మాత్రం అధికారులతో కొట్లాడి అభివృద్ధి చేసి చూపిస్తానని పడమటి రమేష్ తెలిపారు.

# రాజంపేటలో మిన్నంటిన జిల్లా సాధన నినాదం

## రిలే నిరాహార దీక్ష ప్రారంభించిన జాయింట్ యాక్షన్ కమిటీ





**ఓబులవారిపల్లి డిసెంబర్ 10 రిపబ్లిక్ న్యూస్.**
సౌకర్యాలు లేని రాయచోటి జిల్లా కేంద్రముగాఉండటం కన్నా ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన రాజంపేటను జిల్లా కేంద్రముగా ప్రకటించాలని బుధవారం రాజంపేట రైల్వే కోడూరు జాయింట్ యాక్షన్ కమిటీ రిలే నిరాహార దీక్షలు ప్రారంభించింది ఈ రిలే నిరాహార దీక్షలు పార్టీలకు అతీతంగా తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కాంగ్రెస్ పార్టీ సిపిఎం సిపిఐ అన్ని పార్టీల వారు మద్దతు ప్రకటించి ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది.అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని రాజంపేట జిల్లా కేంద్ర సాధన సమితి ఆధ్వర్యంలో ఈరోజు రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని పాతబస్టాండు సర్కిల్ వద్ద ప్రారంభించడం జరిగింది. ఈ దీక్ష శిబిరంలో అన్ని పార్టీల ప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు విద్యాసంస్థల యజమానులు ఈ నిరాహార దీక్ష శిబిరానికి పూర్తి మద్దతు తెలియజేసి దీక్షలో పాల్గొని అందరూ ముక్తకంఠంతో అన్నమయ్య జిల్లా కేంద్రముగా రాజంపేట ను ప్రకటించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు,రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు, అతికారి కృష్ణ మాట్లాడుతూ జిల్లా కేంద్రముగా ఉండడానికి రాజంపేటకు అన్ని హంగులు అర్హతలు ఉన్నాయని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, వైయస్సార్ కడప జిల్లా విమానాశ్రయానికి, తిరుపతి జిల్లా విమానాశ్రయం వెళ్లడానికి అనువైన అనుకూలమైన ప్రాంతం రాజంపేటని అటు బాంబే ఇటు చెన్నై బెంగళూరు వెళ్ళడానికి రైల్వే మార్గం కలిగిన రాజంపేట జిల్లా కేంద్రముగా ఉండడానికి ఎంతో ఉపయోగమైనదని రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల మనోభావాలను వారి అభ్యర్థనను ఆకాంక్షను గమనించి రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలని పార్టీలకు అతీతంగా ముక్తకంఠంతో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లనే అన్ని హంగులు సౌకర్యాలు ఉన్న రాజంపేట ను జిల్లా కేంద్రముగా ప్రకటించకుండా స్వార్థంతో కొందరి ప్రయోజనాల కోసం రాయిచోటిని జిల్లా కేంద్రంలో ప్రకటించి ఈ ప్రాంత ప్రజల



మనోబాలను దెబ్బతీసారన్నారు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తను ఎన్నికల ప్రసంగంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రముగా చేస్తానని రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చి ఆ హామీని తుంగలో తొక్కి రాజంపేటను కాదని రాయచోటిని జిల్లా కేంద్రం చేశారని ఆరోపించారు రాయచోటికి వెళ్లడానికి కోడూరు ప్రజలకు 90 కిలోమీటర్ల దూరం పడుతుందని రెండు బస్సులు మారి వృద్ధులు వికలాంగులు ప్రయాణం చేయాలంటే ఎన్నో వ్యయ ప్రయాసలకు లోనవాల్సి వస్తుందని ఇది వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలకు చేసిన ద్రోహం అన్నారు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆలోచించి ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని అన్ని అర్హతలు ఉన్న రాజంపేట ను జిల్లా కేంద్రంలో చేయాలని విజ్ఞప్తి చేశారు

# జెండా ఊపి పూర్తయిన 60వేల సంతకాల ప్రతులను జిల్లా కేంద్రాన్ని పంపిన వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి కొరముట్ల.



**ఓబులవారిపల్లి డిసెంబర్ 10 రిపబ్లిక్ న్యూస్.**
మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేటుపరం చేయడానికి వ్యతిరేకముగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో 60 వేల సంతకాల పూర్తి అయిన ప్రతులను మాజీ రాష్ట్ర ప్రభుత్వ విప్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు, కడప పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు అజయ్ రెడ్డి, అబ్జర్వర్ నారాయణరెడ్డి లు బుధవారం జెండా ఊపి ప్రత్యేక కారులో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని వైఎస్ఆర్సిపి కార్యాలయానికి తరలించారు,

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రత్నమ్మ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నందా బాల, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, జిల్లా యువజన విభాగం



అధ్యక్షులు శివారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, లింగం లక్ష్మీకర్, మాదినేని వెంకట్ రెడ్డి,సర్పంచ్ బుడిగి శివయ్య,విజయకుమార్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, పుల్లంపేట మండల కన్వీనర్ ముస్తాక్,బీకే మని,మడగలం శ్రీనివాసులు,ఎంపీటీసీలు పుష్పలత, బండారు మల్లికార్జున, రౌఫ్,గని (రాజా),దమ్ము రఘు,గునిశెట్టి రమేష్,శివకుమార్ రాజు,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు

# పైతర గ్రామంలో ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి.

**యాబన్నగారి రవితేజ రెడ్డి కి**
**మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి గెలిపించగలరు.**



**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10( రిపబ్లిక్ న్యూస్**
కొల్చారం మండలం పైతర గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా యాబన్నగారి రవితేజ రెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారంగ్రామ బుధవారంఓటర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. సందర్భంగా యాబన్న గారి రవితేజ రెడ్డి మాట్లాడుతూ నేను ఎప్పుడూ స్థానికంగానే ఉండి ప్రజల్లోనే ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. గ్రామంలోని ఓటర్లు అందరూ పెద్ద మనసుతో ఆశీర్వదించి సర్పంచ్ గా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నన్ను దీవించి అత్యధిక మెజారిటతో గెలిపించాలని యాబన్నగారి రవితే యాబన్నగారి రవితేజ రెడ్డిజ రెడ్డిఓటర్ మహాశయులను కోరారు.

# బస్వాపూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి జంగం వీరేశం స్వామి






**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 10( రిపబ్లిక్ న్యూస్)**బస్వాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలుపర్చిన అభ్యర్థి జంగం వీరేశం స్వామి గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అందరికి అందుబాటులో ఉంటూ నిరంతరం గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషిచేస్తూ,గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాదని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు అందరూగ్రామ పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ అభ్యర్థిగా పోటిచేస్తున్న మీ స్నేహశీలి జంగం వీరేశం స్వామీ కి మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకే వేసి అధిక మెజారిటీతో గెలిపించగలరని ఆయన కోరారు.

# ఎస్.ఇటిక్యాల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి డకూరి స్వప్న సురేందర్ గౌడ్

## - మద్దతు దారులతో కలిసి విస్తృత ప్రచారం



**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 10( రిపబ్లిక్ న్యూస్)**
గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని కాంగ్రెస్ మద్దతు దారు అభ్యర్థి డకూరి స్వప్న సురేందర్ గౌడ్ అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో మద్దతుదారులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాననీ, రాజకీయంగా, ఆర్థికంగా, సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.నా ప్రధాన లక్ష్యం. పారదర్శకత, సేవాభావం, గ్రామ గ్రామాభివృద్ధి.. ఈ మూడు అంశాలకే నా రాజకీయాలు పరిమితం అని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున ఆమెకు మద్దతు పలుకుతున్నారు. ప్రతి కుటుంబానికి మేలు చేసేలా గ్రామంలోనే ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానన్నారు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మీ ఆశీర్వాదమే నా గెలుపుకు లక్ష్యం అంటూ కత్తెర గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అందరికీ అందుబాటులో ఉండి తనదైన శైలిలో అందరినీ కలుపుకొని పోయి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానంటూ హామీ ఇస్తున్నారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన గౌతమీ పాఠశాల విద్యార్థి

## -అభినందించిన పాఠశాల యాజమాన్యం



**యాలాల.. డిసెంబర్ 10.(రిపబ్లిక్ న్యూస్ ).** రాష్ట్ర స్థాయి అండర్ 14 ఇయర్స్ ఖోఖో పోటీలకు ఎంపికైన వికారాబాద్ జిల్లా యాలాల మండలం గౌతమీ పాఠశాల విద్యార్థి శివ ప్రసాద్ గౌడ్. వికారాబాద్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన ఖో ఖో పోటీలో పాల్గొని రాష్ట్ర స్థాయి అండర్ 14 సంవత్సరాలు పోటీలకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుండి గౌతమీ పాఠశాల విద్యార్థి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శివ ప్రసాద్ గౌడ్ ను సన్మానించింది. బుధవారం పాఠశాల యాజమాన్యం శివ ప్రసాద్ గౌడ్ ను షాలువా తో సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ కొండా రెడ్డి పీ. ఈ. టీ. మహేందర్ మరియు ఉపాధ్యాయ బృందం అతడిని సన్మానించి అంతర్జాతీయ స్థాయి కి ఎదగాలని అకాంక్షించారు.

# గ్రామ ప్రజలు ఆదరించి నన్ను ఆశీర్వదించండి

## -కొర్పోల్ బిజెపి సర్పంచ్ అభ్యర్థి సునీత ప్రవీణ్ రెడ్డి





**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 10( రిపబ్లిక్ న్యూస్)**
చౌటకూర్ మండలం కొర్పోల్ గ్రామ సర్పంచ్ గా ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి పనులను చెపడుతనాని సర్పంచ్ అభ్యర్థి సునీత ప్రవీణ్ రెడ్డి తెలిపారు.బుధవారం గ్రామంలో ఇంటింట ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రామంలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను నెరవేరుస్తాను అని ఓటర్లకు తెలియజేస్తూ తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### జగిత్యాల జిల్లా తొలివిడిత ఎన్నికల్లో నగదు మద్యం బహుమతుల పంచె అభ్యర్థులపై

## సమాచార ఇవ్వండి -కఠిన చర్యలు

### -జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**రాయికల్ పట్టణం డిసెంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలో గ్రామపంచాయతీల తొలి విడుతా ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్క గ్రామంలో పోలీసులు సూచించే నియమాలను పాటించాలని ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు ఓటర్లుతమా వెంట గుర్తింపు కార్డులను తెచ్చుకోవాలన్నారు పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంచానియా సంఘటనలు జరగకుండా పూర్తి పకడ్బంతిగా విధులను నిర్వహిస్తుందని అన్నారు డబ్బు మద్యం బహుమతులు లాంటి అభ్యర్థులు పంచే క్రమంలో పోలీసులకు సమాచారం అందించాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అశోక్ కుమార్ స్పష్టం చేశారు



### ఎన్నికల మరుసటిరోజు ఓ.డి కల్పించాలని, జిల్లా వ్యాప్తంగా ఒకేరకమైన రెమ్యూనరేషన్ అందజేయాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజాగౌడ్ కు ఆర్.యు.పి.పి వినతి...





**రాయికల్ పట్టణం డిసెంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ఎన్నికల సిబ్బందికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఎన్నికల మరుసటి రోజు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని, అలాగే జిల్లా వ్యాప్తంగా అందరికీ ఒకే విధమైన రెమ్యూనరేషన్ చెల్లించాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ కు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సంఘపక్షాన వినతి పత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వులో ఉన్న పి.ఓ లను అత్యవసర నేపథ్యంలో ఓపివోలుగా నియమించిన వారికి పి ఓ రెమ్యూనరేషన్ అందజేయాలని, ఓటర్లు ఎక్కువగా ఉన్న చోట్ల ఎన్నికల ఓటింగ్, కౌంటింగ్ చాలా ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున ఇంటికి చేరుకోవడం, మరుసటి రోజు పాఠశాలకు వెళ్ళడం చాలా ఇబ్బందులు ఎదురౌతాయని ఈ నేపథ్యంలో ఎన్నికల మరుసటి రోజు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని వేల్పుల స్వామి యాదవ్ కోరారు.

### జగిత్యాల్ నియోజకవర్గం లో రోడ్డు విస్తరణ పనుల గురించి కేంద్రమంత్రి నితిన్ గడ్గరిని కలిసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి





**రాయికల్ పట్టణం డిసెంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి గతంలో జగిత్యాల నియోజకవర్గం మండలంఅనంతరం గ్రామం లో లెవెల్ బ్రిడ్జ్ వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడడం, నిత్యం ప్రమాదాలు జరగడం మరియు జగిత్యాల్ అర్బన్ మండల్ అంబారిపేట్ రోడ్డు విస్తరణ మరియు రైల్వే అండర్ పాస్ పనుల గురించి గతంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి వినతి పత్రం అందించి రోడ్డు పనుల గురించి వివరించడం జరిగింది. ఈరోజు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరి కలిసి వారికి వినతి పత్రం అందించగా మంత్రిగారు సానుకూలంగా స్పందించి త్వరగా పనులు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

### తెలంగాణలో గ్రామ పంచాయతి ఎన్నికలకు

## 44 గంటల ముందే ప్రచారం బంద్

### -ఉల్లంఘిస్తే రెండేండ్ల జైలు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం

**రాయికల్ పట్టణం డిసెంబర్10, ( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ లో జగిత్యాల జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్‌కు 44 గంటల ముందు నుంచే ఎన్నికల ప్రచారం నిలిపివేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం టీఎస్ఈసీస్పష్టంచేసింది
మూడు విడతల్లో జరిగే ఎన్నికలకు సంబంధించి ప్రచారాన్ని ఎప్పుడు ముగించాలో పేర్కొంటూ ఎస్ఈసీ కార్యదర్శి మంద మకరందు మంగళవారం ఆదేశాలను జారీచేశారు
తొలి విడతకు మంగళవారం సాయంత్రం 5.00 గంటలకు, రెండో విడతకు 12న సాయంత్రం 5.00 గంటలకు, తుది విడత 15న సాయంత్రం 5.00 గంటలకు అన్ని రకాల ప్రచారాలను బంద్ చేయాలని ఆదేశించారుబహిరంగ సభలు నిర్వహించవద్దని టీవీ చానళ్లు, రేడియో తదితర ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచార సామగ్రిని ప్రదర్శించడం లేదా ప్లే వంటివి చేయవద్దని పేర్కొన్నారు. సంగీత కచేరీలు, నాటకాలు లేదా ఇతర వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయడం నిషిద్ధమని తెలిపారు
ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 214 2 ప్రకారం.. రెండేండ్ల జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండు శిక్షలను విధించే అవకాశం ఉంటుందని ఎస్ఈసీ హెచ్చరించింది. పోటీచేసే అభ్యర్థులు, ప్రచార నిర్వాహకులు, ఎలక్ట్రానిక్ మీడియా ఇన్‌చార్జులు ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు

## బోర్నపల్లి మరాఠ కాలనీలో సద్గురు పూలాజి బాబా వేడుకల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**రాయికల్ పట్టణం డిసెంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపల్లి మరాఠా కాలనీలో సద్గురు పూలాజీ బాబా ఆధ్యాత్మిక సత్సంగ్ వార్షిక మహోత్సవ వేడుకలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు
దళిత,గిరిజన,ఆదివాసీలకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం ఆధ్యాత్మిక సన్మార్గాన్ని చూపిన మహనీయుడు పూలాజీ బాబాప్రభుత్వపరంగా కనిపించాల్సిన సదుపాయాలు కల్పిస్తాం అని మాజీమంత్రి జీవన్ రెడ్డి అన్నారు
బోర్నపల్లి,కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించాజగన్నాథ్ పూర్,బోర్నపల్లి బ్రిడ్జికి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులుమంత్రి అడ్లూరి తొలి సంతకం జగన్నాథ్ పూర్ బ్రిడ్జి మంజూరు పైనే అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారుతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో నిరుపేదలైన దళిత, గిరిజన, ఆదివాసీలకు మొదటి ప్రాధాన్యం కల్పిస్తుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు
మరాఠాలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే ఆరాధ్య సద్గురు పూలాజీ బాబా ప్రత్యేక పూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారుపూలాజీ బాబా చూపిన ఆధ్యాత్మిక, ధ్యాన



సన్మార్గాలు ఎంతో గొప్పవన్నారు
తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలలో బాబా ప్రవచనాలు, బోధనల వల్ల ఎన్నో కుటుంబాలు ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తున్నాయని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఆధ్యాత్మిక సన్మార్గాన్ని చూపిన మహనీయుడని తెలిపారు.
వ్యవసాయ,ఇతరేతర పనుల నిమిత్తం బోర్నపల్లి గ్రామానికి వచ్చిన మరాఠాలు మీ కాలనీలో ప్రభుత్వపరంగా కనిపించాల్సిన సదుపాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కల్పిస్తానని అన్నారు.
ఆదివాసి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఇంటి నిర్మాణం చేపట్టేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారుగోదావరి తీర ప్రాంతంలో ఉన్న బోర్నపల్లి గ్రామంతోపాటు రాయికల్ మండలం అభివృద్ధి చెందుతాదనే సంకల్పంతో బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకురాగా బ్రిడ్జ్ మంజూరు చేశారని అన్నారుబోర్నపల్లి గ్రామానికి అనుబంధ గ్రామమైన జగన్నాథ్ పూర్,బోర్నపల్లి గ్రామాలను కలుపుతూ వంతెన నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి అడ్లూరికి వినతి పత్రం అందించగా బ్రిడ్జ్,రహదారి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరుకు జీ ఓ 207 ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చంద్ర కృష్ణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,నాయకులు కోడిపెల్లి ఆంజనేయులు, తంగెళ్ల రమేష్,జలపతి, కొయ్యేడి మహిపాల్, లక్ష్మణ్,సత్యం, మోతిరాం, ఆత్మరామ్,రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లు రోడ్లపై కట్టుకున్న రాయికల్ మునిసిపల్

## టౌన్ ప్లానింగ్ ఆపిసర్కు చర్యలు తీసుకోండి

### -రాయికల్ పట్టణ ప్రజల ఆరోపణ

**రాయికల్ పట్టణం డిసెంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడంలో ముందున్న రోడ్డుకు సేడ్ బ్యాక్ లెకా రోడ్లపైనే ఇండ్లు నిర్మిస్తున్న పట్టించుకోలేని రాయికల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న వాటి పర్మిషన్ మున్సిపల్ అధికారులు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ లంచాలు తీసుకోని చూసి చూడనట్టు పోవడం పాత ఇంటి గోడలను కూల్చకుండా సేట్ బ్యాక్ జరుపకుండా ఇల్లు నిర్మిస్తున్నారు రోడ్డుకు 15 ఫిట్లు విడిచిపెట్టి ఇండ్లను నిర్మిస్తున్న మునిసిపాలిటీ నిబంధనలు లేకుండా కనీసం 18 ఫిట్లా నుండి 30 పిట్లా వరకు రోడ్డు అవసరం కానీ కేవలం లోపల ఇండ్లు కట్టుకొని బయట ప్రహరీ గోడలు కూల్చాక



అ%శీ%దులోనే నిర్మిస్తున్నారు దీనికి రాయికల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఆయన ఎప్పుడు వస్తాడు ఎప్పుడు పోతాడు ఆ మున్సిపల్ అధికారులకే తెలవదు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కు అతని దగ్గర ఇద్దరు ప్రభుత్వ అధికారులు కూడా ఉంటారు అయినా పట్టించుకో వడం లేదు
అలాంటి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పై మున్సిపల్ కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకొని రోడ్ సేడ్ బ్యాక్ ఉన్న గోడను కూల్చి కనీసం 24 ఫిట్లా నుండి 30 ఫీట్ల వరకు రోడ్డు వుండే విధంగా పర్మిషన్ ఇవ్వాలని దీనిపై జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించాలని పెరుగుతున్న పిల్లల జనాభా కొరకైనా ఈ రోడ్లు అవసరం అందుకే పర్మిషన్ ఇచ్చిన కాడ రోడ్ల పరిస్థితి కూడా ఆలోచించి పర్మిషన్ ఇవ్వాలని రాయికల్ పట్టణ ప్రజలు కోరుతున్నారు

## “కుప్పం మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ పై పోరు”

### నేటికీ 63 వేల మంది సంతకాలు, కోటి సంతకాల మద్దతుతో వైసీపీ వినతి. - ఎమ్మెల్సీ భరత్





**కుప్పం, 10,డిసెంబర్ ( రిపబ్లిక్ న్యూస్ )**
కుప్పం నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రైవేటీకరించే నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా ఆగ్రహం వ్యక్తమవుతోంది. వైద్య విద్యను పేదలకు దూరం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి భారీ స్పందన లభించింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన ఉద్యమంలో సుమారు 63,000 మంది ప్రజలు స్వచ్ఛందంగా తమ సంతకాలు చేసి మద్దతు తెలిపారు. ప్రజల నుండి సేకరించిన ఈ సంతకాల పత్రాలను బుధవారం చిత్తూరు జిల్లా వైసీపీ కార్యాలయానికి తరలించారు. ప్రభుత్వానికి నివేదించి తమ నిరసనను బలంగా వినిపించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటుపరం చేయడం ద్వారా పేదలకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. 63 వేల మంది ప్రజల మనోభావాలను ప్రభుత్వం గౌరవించాలని, తక్షణమే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఏపీ ఎలక్ట్రిసిటీ యూనియన్ 327 డిస్కం ప్రధాన కార్యదర్శిగా మురళీధర్


**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 10 రిపబ్లిక్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ యూనియన్ 327 డిస్కం ప్రధాన కార్యదర్శిగా ఆర్ మురళీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండలంలోని దిగువపల్లి పంచాయతీ భవాని నగర్ లో జరిగిన డిస్కం సర్వసభ్య సమావేశం లో ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర సెక్రటరీ జనరల్ రాఘవరెడ్డి, డిస్కం అధ్యక్షుడు రాఘవేంద్ర ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఎన్నికల పరిశీలకులు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు ల సమక్షంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు ఇందులో భాగంగా అధ్యక్షుడిగా లక్ష్మీకాంతరెడ్డి కోశాధికారిగా గోపి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రహ్లాద వెంకటా చలపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి ప్రసంగిస్తూ విద్యుత్





రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అహర్నిశలు చేస్తున్నట్లు వివరించారు నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు సైతం వారికి అందుబాటులో ఉండి మరిన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. సంఘం కట్టుబాట్లకు కట్టుబడి ఉండి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు ఇటు సంస్థ అటు ప్రభుత్వం లలో ఎవరికైనా ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు అనంతరం సంఘ విధివిధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కరరావు డిస్కం రీజనల్ డివిజనల్ లకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు. కాగా పలువురు ట్రాన్స్కో కార్మికులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రికల్ యూనియన్ లో చేరారు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# రాహుల్ కన్నా ప్రియాంక బెటర్





డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):
లోక్‌సభలో రెండు రోజుల పాటు రెండు అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యలు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. నెహ్రూ ద్రోహం గురించి మోడీ మాట్లాడిన సందర్భంలో ఆమె గట్టిగానే ఎదుర్కొన్నారు. ఇవాళ జరుగుతున్న అభివృద్ధికి అంతా నెహ్రూ వేసిన పునాది అని గట్టిగా చెప్పగలిగారు. అలాగే వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ కలుగుతున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగల రని భావించవచ్చు. ఎందుకంటే రాహుల్ కేవలం ఓట్ చోరీ అని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. బీహార్‌లో ఇదే నినాదంతో పోయి బొక్కబోర్లా పడ్డారు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించండ లేదు. ఓట్ల తొలగింపు ద్వారా అర్హులైన ఓటర్లను గుర్తించ కేసు వేయించివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. సుప్రీం కూడా ఇదే కోరింది. కానీ రాహుల్ అది చేయలేదు. తాజాగా పార్లమెంటులోమంగళవారం సర్ ప్రక్రియపై రాహుల్ మాటలు పేలవంగా ఉన్నాయి. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం లేదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధంగానూ లేదు. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఓటుచోరీ అనేది అతిపెద్ద దేశద్రోహమని, ఎన్నికల సంఘంతో కలిసి భాజపా దానికి పాల్పడుతోందని రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చలో ఆయన తన పాత మాటలనే రికార్డుగా వినిపించారు. దేశ మూలాలనే దెబ్బతీసేలా ఓటుచోరీ జరుగుతోందని, సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. ఎన్నికలకు నెల ముందు మెషీన్ రీడబుల్ నమూనాలో అన్ని పార్టీలకూ ఓటర్ల జాబితాలు ఇవ్వండని అడగడంలో తప్పు లేదు. కానీ నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. దీనికి ఓట్ చోరీ కారణమని అనుకోవాలా అన్నది రాహుల్ చెప్పాలి. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. నిజానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును పరిశీలిస్తే విపక్షం పట్ల ప్రజల విముఖత ప్రతిబింబించింది. లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించి
నా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పుడు బెంగాల్ సహా అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొదలయ్యింది. బెంగాల్లో మమతా బెనర్జీ కూడా మొత్తం పక్రియనే వ్యతిరేకిస్తోంది. ఇది ఎంతవరకు సబబో ఆలోచించాలి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు.

# 'మీ డబ్బు.. మీ హక్కు'

## అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి -ప్రధాని మోడీ మరోమారు పిలుపు



న్యూఢిల్లీ, డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):
అన్ క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బిఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు.. మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ మూమెంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగం కండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి కూడబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు, బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు, చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ, యువర్ రైట్' కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటికే వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో సందేశాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, ఐఈపీఎఫ్‌ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ అన్‌క్లెయిమ్డ్ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్‌బీఐ 'ఉద్గమ్', ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతున్నాయని మంత్రి తెలిపారు.

# వెండి బంగారమవుతోంది

## బంగారంతో పోటీ పడుతున్న ధరలు -సామాన్యులకు చుక్కలు చూపుతున్న రేట్లు



న్యూఢిల్లీ, డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):
నిన్నమొన్నటి వరకు పసిడి గురించి బెంగెట్టుకున్న వారంతా ఇపపుడు వెండిపైనా బెంగపడుతున్నారు. బంగారం లాగే వెండి కూడా బంగారమయ్యింది. వెండి ధరల గురించి చర్చించుకుంటున్నారు. బంగారంతో పాటు ఇన్నాళ్లు పెరిగిన వెండి.. ఇప్పుడు పసిడిని దాటేసి పరుగులు పెడుతోంది. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో మునుపెన్నడూ లేని విధంగా ఔన్సు 60 డాలర్లు దాటేసింది. దీన్ని అనుసరించి దేశీయంగానూ వెండి ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం రూ.1.92 లక్షలు పలుకుతోంది. సరిగ్గా ఏడాదిక్రితం తొలిసారి రూ.లక్ష మార్కును దాటిన వెండి.. ఇప్పుడు రూ.2 లక్షల మార్కు దిశగా దూసుకెళుతోంది. అంతర్జాతీయ విపణిలో గత కొన్ని రోజులుగా 50 డాలర్లు పైన ట్రేడయిన వెండి ఒక్కసారిగా దాదాపు 5 శాతం మేర పెరిగింది. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు, సరఫరాలో అంతరాలు దీనికి కారణమని అనలిస్టులు పేర్కొంటు న్నారు. ఫెడ్ వడ్డీ రేట్లను పావు శాతం మేర తగ్గిస్తుందన్న అంచనాలు ఈసారి బలంగా ఉన్నాయి. రేట్ల కోత చేపట్టినప్పుడు సాధారణంగా బంగారం, వెండి వంటి లోహాలకు డిమాండ్ పెరుగుతుంది. వడ్డీ రేట్ల కోత ప్రకటించాక వీటి రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం ఇంట్లో వస్తువులు, ఆభరణాలకు మాత్రమే వెండిని వినియోగించేవారు. కానీ, పారిశ్రామికంగానూ వెండి అవసరం పెరుగుతుండడంతో దీనికి డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, ఈవీ కాంపోనెంట్స్‌లో దీని వినియోగం పెరిగింది. అవసరాలకు అనుగుణంగా వెండి ఉత్పత్తి పెరగకపోవడంతో ఈ లోహానికి డిమాండ్ ఏర్పడింది. ఈ క్రమంలోనే గతంలో బంగారం ధర 59 శాతం మేర పెరగ్గా.. వెండి ధర ఏకంగా 107 శాతం మేర పైకెగిసింది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి కిలో వెండి రూ.1.92 లక్షల వద్ద ఉంది. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. ఆర్నమెంట్‌కు వినియోగించే 22 క్యారెట్ల పసిడి ధర రూ.1.20 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,207 డాలర్ల వద్ద ట్రేడవుతోండగా.. వెండి ఔన్సు 61.49 డాలర్లు వద్ద కొనసాగుతోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో వెండి, బంగారానికి డిమాండ్ కొనసాగుతోంది. వెండి రికార్డు గరిష్టాలకు చేరుకుంది. బుధవారం వెండి కిలోకు ఏకంగా 9000 రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ఏకంగా రూ. 2, 07, 000కు చేరుకుంది. అనుకున్నట్టుగానే రెండు లక్షలు దాటేసింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1, 30, 310కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 19, 450కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 30, 460కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 19, 600కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 30, 310కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 19, 450కి చేరింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

# గ్రామాల్లో సర్పంచ్‌ల ఇష్టానుసారం

## చర్యలకు డిప్యూటీ సిఎం ఆదేశం



అమరావతి, డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):
పంచాయతీరాజ్ సిబ్బంది విషయంలో పలువురు సర్పంచ్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారంపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు సిబ్బందితో మాటా మాంతీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారంటూ పవన్ దృష్టికి పంచాయతీ రాజ్ సిబ్బంది తీసుకెళ్లారు. నెలంతా కష్టపడి పని చేసినా జీతాలు, బిల్లుల విషయంలో కొన్ని చోట్ల సర్పంచ్‌లు ఇబ్బందులు పెడుతున్నారని.. సకాలంలో సంతకాలు చేయకపోవడంతో జీతాలు కూడా అందడం లేదని తెలియజేశారు. సర్పంచ్‌లు చెప్పిన విధంగా పంచాయతీ సెక్రటరీలు పని చేస్తూ సిబ్బందిని, కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని పంచాయతీ రాజ్ సిబ్బంది పవన్‌కు తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం.. నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న సర్పంచ్‌ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక నుంచి పని చేసిన వారికి ఎక్కడా జీతాలు ఆగకుండా సకాలంలో అందేలా చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు. హెచ్చరికలు చేసిన తరువాత కూడా సర్పంచ్‌లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# కాలేజీ భవనంపై నుంచి కిందపడ్డ విద్యార్థి

## తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలింపు


తిరుపతి, డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):: చంద్రగిరి మండలం అగరాల సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు కాలేజ్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. ఓ విద్యార్థి కాలేజ్ భవనంపై నుంచి వెనుక వైపున ఉన్న పైపుల సాయంతో కిందకు దిగేందుకు ప్రయత్నించాడు. అయితే పట్టుతప్పి సదరు విద్యార్థి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గుర్తించిన కాలేజీ యాజమాన్యం విద్యార్థిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పై నుంచి కింద పడటంతో విద్యార్థి చెవి, ముక్కు, నోటి నుంచి రక్తస్రావం ఎక్కువ కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు.
తిరుపతి అమరా ఆస్పత్రిలో విద్యార్థికి చికిత్స అందుతున్నట్లు సమాచారం. అయితే అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడ్డ విద్యార్థి ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న మహీధర్ రెడ్డిగా గుర్తించారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి మండలానికి చెందిన వ్యక్తిగా సమాచారం. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులకు కళాశాల సిబ్బంది సమాచారం అందించింది. వెంటనే వారు ఆస్పత్రికి చేరుకుని తమ బిడ్డ పరిస్థితి గురించి తెలిసి కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలిసిన వెంటనే చంద్రగిరి పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు విద్యార్థి భవనంపై నుంచి పైపులు పట్టుకుని కిందకు ఎందుకు దిగాల్సి వచ్చింది?... అసలు ఏం జరిగింది అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే కాలేజ్ విద్యార్థి ఒక్కసారిగా పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడటంతో తోటి విద్యార్థులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్

## మంత్రి నారాయణకు రైతుల అంగీకారం

అమరావతి, డిసెంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్)::రాజధాని అమరావతిలోని తుళ్ళూరు మండలంలో మంత్రి నారాయణ బుధవారం పర్యటించారు. వడ్డమాను గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు రైతులు అంగీకారం తెలిపారు. అయితే కౌలు ప్యాకేజీ పెంచాలని మంత్రికి రైతులు వినతి చేశారు. గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు తమ పాసుపుస్తకాలను మంత్రి నారాయణకు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఏడు గ్రామాల్లో 16.666 వేల పైచిలుకు భూమి అవసరమన్నారు. 2014 -19 లో రాజధాని రైతుల సలహాలతో పాలసీ నిర్ణయించామని.. అదే విధంగా రైతులతో చర్చించి వారి నిర్ణయాల ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ప్రభుత్వం మారటం వలన గత ప్రభుత్వం కేసుల వల్ల జాప్యం జరిగిందన్నారు. తమ పరిధిలో చేయగలిగిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రైన్లు సరి చేయమని రైతులు కోరారని.. అది పూర్తి చేస్తామని చెప్పారు. 29 గ్రామాలను అభివృద్ధి చేయడానికి రూ.900 కోట్లు అవసరమని తెలిపారు. ఆరు నెలల్లో తొమ్మిది గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఆదేశాలు ఇచ్చామన్నారు. వడ్డమాను గ్రామాన్ని కూడా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతులు ఏ విధంగా అడిగితే అలా అభివృద్ధి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ‘ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47’






విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాకు ‘ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47’ అనే క్లాస్ టైటిల్‌ను ఖరారు చేసింది. అంతేకాకుండా ఈరోజు నుంచే రెగ్యులర్ షూటింగ్ కూడా ప్రారంభమైనట్లు తెలిపింది.

ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్‌లో వెంకటేశ్ ఒక పర్‌ఫెక్ట్ ఫ్యామిలీ మ్యాన్‌గా ఆహ్లాదకరంగా కనిపిస్తున్నారు. ఈ లుక్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.గతంలో వెంకటేశ్ హీరోగా నటించగా, త్రివిక్రమ్ కథ, మాటలు సమకూర్చిన ‘నువ్వు నాకు నచ్చావ్’, ‘మల్లీశ్వరి’ చిత్రాలు కుటుంబ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుని, క్లాసిక్‌లుగా నిలిచాయి. చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ ఈ కాంబో రిపీట్ అవుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్‌కు జోడీగా శ్రీనిధి శెట్టిని ఎంపిక చేసినట్లు సమాచారం. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, వచ్చే ఏడాది వేసవి కానుకగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.




## రమ్యకృష్ణ, ఐశ్వర్య రాజేశ్ లీడ్ రోల్స్ లో

# ‘పాకశాల పంతం’

ప్రముఖ నటీమణులు రమ్యకృష్ణ, ఐశ్వర్య రాజేశ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఒక ఆసక్తికరమైన చిత్రం ప్రారంభమైంది. వీరిద్దరి కలయికలో ‘పాకశాల పంతం’ అనే నూతన చిత్రం మంగళవారం లాంఛనంగా ప్రారంభోత్సవం జరుపుకుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ ఓటీటీ వేదిక ఈటీవీ విన్ కోసం ప్రత్యేకంగా రూపొందిస్తున్నారు. కరణ్ తుమ్మకొమ్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ప్రవీణ్ కొల్లా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

ఈ సినిమాలో రమ్యకృష్ణ, ఐశ్వర్య రాజేశ్ తో పాటు సంజయ్ స్వరూప్, మహత్ రాఘవేంద్ర, ఎస్.ఎస్. కాంచి, సమీరా భరద్వాజ్, రాజేశ్ రాచకొండ, మాయ నెల్లూరి వంటి నటులు ఇతర ముఖ్య పాత్రలలో కనిపించనున్నారు. చిత్ర యూనిట్ విడుదల చేసిన టైటిల్ పోస్టర్ ద్వారా ఇది వంటల పోటీ నేపథ్యంలో సాగే కథ అని తెలుస్తోంది.

‘పాకశాల పంతం’ అనే టైటిల్‌తో పాటు పోస్టర్‌లో వంటగది నేపథ్యం ఉండటంతో, రెండు ప్రధాన పాత్రల మధ్య జరిగే భావోద్వేగపూరితమైన లేదా హాస్యభరితమైన పోటీ చుట్టూ కథ తిరుగుతుందని అంచనా వేస్తున్నారు. మంగళవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది.

# ఓటీటీలో ‘ఘటన’ ..

## అవసరాలు మార్చే అవతారాలు!

‘ఈటీవీ విన్’లో ప్రతివారం ‘కథాసుధ’ శీర్షిక క్రింద లఘుచిత్రాలను అందిస్తూ వస్తున్నారు. అరగంటలోపు నిడివి కలిగిన ఈ లఘుచిత్రాలు (మైక్రో డ్రామా) ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సింపుల్ గా అనిపించే కథాకథనాలతో రూపొందుతున్న ఈ లఘు చిత్రాలు, ఎమోషనల్ గా కనెక్ట్ అవుతున్నాయి. అలా ఈ నెల 7వ తేదీన అందుబాటులోకి వచ్చిన కంటెంట్ గా ‘ఘటన’ కనిపిస్తుంది. రావణ్ రెడ్డి .. గడ్డం శ్రీనివాస్ .. చాందినీరావు నటించగా, కొత్తపల్లి సురేశ్ దర్శక నిర్మాతగా వ్యవహరించాడు. నాణానికి బొమ్మ - బొరుసు మాదిరిగా, మంచి - చెడు ప్రతి మానిషిలోనూ ఉంటాయి. మనం ఎదుటి వ్యక్తులతో ప్రవర్తించే తీరును బట్టి, ఎదుటివారు మనతో మసలుకునే విధానం ఉంటుంది. ఎవరినీ కూడా పూర్తి మంచివాడు .. పూర్తిగా చెడ్డవాడు అని చెప్పలేము. పరిస్థితులు .. సందర్భాలు వ్యక్తులను .. వారి స్వభావాలను ప్రభావితం చేస్తూ ఉంటాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించిన లఘుచిత్రం ఇది. మనకి ఏం తెలుసు? ఎంత తెలుసు? అనే దానికంటే కూడా, మనకి తెలిసిన విషయాన్ని అవతలివారికి అర్థమయ్యేలా చెప్పగలిగినప్పుడే దాని అసలైన ప్రయోజనం నెరవేరుతుంది. అలా చాలా సింపుల్ కంటెంట్ తీసుకుని అంతే సింపుల్ గా అర్థమయ్యేలా దర్శకుడు ఈ కథను ఆవిష్కరించాడు. మూడే మూడు పాత్రలతో చేసిన ఈ ప్రయత్నం ఆలోచింపజేసేలా ఉంటుంది.




# నాగార్జునపై యాంటీ ఏజింగ్ పరిశోధనలు చేయాలి: విజయ్ సేతుపతి

తమిళ నటుడు విజయ్ సేతుపతి, టాలీవుడ్ కింగ్ నాగార్జునపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చిన్నప్పటి నుంచి చూస్తున్నా నాగార్జున వయసులో ఏమాత్రం మార్పు రాలేదని, ఆయనకు అసలు వయసు ఎందుకు పెరగడం లేదో తనకు అర్థం కావట్లేదని చమత్కరించారు. జియో హాట్‌స్టార్ నిర్వహించిన ‘సౌత్ అన్‌బౌండ్’ కార్యక్రమంలో ఈ సరదా సంభాషణ చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో నాగార్జున, మోహన్‌లాల్‌తో కలిసి విజయ్ సేతుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జునను ఉద్దేశించి మాట్లాడుతూ, “నా చిన్నప్పుడు ఆయన ఎలా ఉన్నారో, ఇప్పటికీ అలానే ఉన్నారు. యాంటీ ఏజింగ్‌పై పరిశోధనలు చేసేవాళ్లు ఆయన్ని కొన్ని రోజులు తీసుకెళ్లి పరీక్షలు చేయాలి. ఆయన జుట్టు, ఎనర్జీ ఏమాత్రం తగ్గలేదు. నాకు మనవళ్లు పుట్టి, వాళ్లు పెద్దవాళ్లయినా సరే నాగార్జున ఇలానే యంగ్‌గా ఉంటారు” అని సరదాగా వ్యాఖ్యానించారు.ఇదే వేదికపై తాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న బిగ్‌బాస్ కార్యక్రమం గురించి కూడా విజయ్ సేతుపతి మాట్లాడారు. ఇలాంటి షోలకు యాంకర్‌గా ఉండటం చాలా తేలికని అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రజల ప్రవర్తనను దగ్గర నుంచి గమనించే అవకాశం దొరికిందని తెలిపారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి తమిళ బిగ్‌బాస్ సీజన్ 8కి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే.



# ఫంకీ పాప..

## నెక్ట్స్ ఏం చేస్తుందో..?



డ్రాగన్ సినిమాతో యూత్ ఆడియన్స్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది కయదు లోహర్. అమ్మడు తెలుగులో శ్రీ విష్ణు?తో అల్లూరి సినిమా చేసింది. ఆ టైంలో అసలు మన ఆడియన్స్ ఆమెను గుర్తించలేదు కానీ ప్రదీప్ రంగనాథన్ డ్రాగన్ హిట్ అవ్వడంతో కయదుకి తెలుగులో సూపర్ పాపులారిటీ వచ్చింది. వెంటనే అమ్మడికి విశ్వక్ సేన్ ఫంకీ సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. అనుదీప్ కెవి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఫంకీ సినిమాలో కయదు లోహర్ గ్లామర్ తో పాటు యాక్టింగ్ లో కూడా ఇంప్రెస్ చేస్తుందని అంటున్నారు. కయదు లోహర్ ఆడియన్స్ ని ఇంప్రెస్.. ఫంకీ టీజర్ తోనే ఆడియన్స్ ని ఇంప్రెస్ చేయగా సినిమా తప్పకుండా అంచనాలను అందుకునేలా ఉంటుందని చెబుతున్నారు. ఐతే కయదు లోహర్ ఫంకీ తర్వాత నెక్ట్స్ టాలీవుడ్ మూవీ ఏదన్నది ఇంకా క్లారిటీ రాలేదు. అసలైతే రవితేజతో ఒక సినిమా చేస్తుందన్న టాక్ వచ్చింది. కానీ అందులో నిజం లేదని తేలింది. రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తిలో కయదు నటిస్తుందని అన్నారు కానీ ఆ మూవీలో కయదు లోహర్ ప్లేస్ కాలేదు. ఫంకీ పాప ఆ సినిమా రిలీజ్ తర్వాత నెక్ట్స్ ఆఫర్ ఎంచుకోవాలని చూస్తుందో ఏమో కానీ విశ్వక్ సినిమా ఒక్కటి మాత్రమే తెలుగులో చేస్తుంది కయదు లోహర్. ఐతే ఆడియన్స్ లో ఆమెకున్న హాట్ ఇమేజ్ కి తెలుగులో ఎలా లేదన్నా ఒక ఐదారు సినిమాలు వెంట వెంటనే పడేలా ఉన్నాయి. ఐతే ఫంకీ హిట్ పడితే ఆ ఛాన్స్ లు వస్తాయని చెప్పొచ్చు. ఫంకీలో కూడా కయదు తన గ్లామర్ షోతో ఆడియన్స్ ని బుట్టలో వేసే ప్రయత్నాలు చేస్తుందని తెలుస్తుంది. విశ్వక్ సేన్ కూడా ఫంకీతో ఒక మంచి సక్సెస్ అందుకోవాలని చూస్తున్నాడు. అనుదీప్ డైరెక్షన్ లో సినిమా కాబట్టి మినిమం గ్యారెంటీ ఉన్నట్టే.

# ఆత్మహత్యకు సిద్ధపడిన సినీ నటి పావలా శ్యామల.. కాపాడిన పోలీసులు



తెలుగు చిత్ర పరిశ్రమలో సుమారు 300 సినిమాల్లో సహాయ నటిగా గుర్తింపు పొందిన పావలా శ్యామల దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తీవ్ర అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు సిద్ధపడిన ఆమెను, ఆమె కుమార్తెను పోలీసులు కాపాడి ఓ స్వఛ్ఛంద సంస్థలో చేర్పించారు. కొంతకాలంగా పావలా శ్యామల, ఆమె కుమార్తె తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీనికితోడు సినిమా అవకాశాలు లేకపోవడంతో వారి పరిస్థితి దుర్భరంగా మారింది. ఈ క్రమంలో కొందరు వారిని ఓ హోమ్‌లో చేర్పించగా, అక్కడ వారి ఆరోగ్యం మరింత క్షీణించి మంచానికే పరిమితమయ్యారు. సరైన సేవలు అందించలేమంటూ ఆ హోమ్ నిర్వాహకులు వారిని బయటకు పంపించేశారు. దీంతో దిక్కుతోచని స్థితిలో రోడ్డుపైకి చేరిన శ్యామల ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో వారిని కార్ఖానా పోలీస్ స్టేషన్ సిబ్బంది గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని తిరుమలగిరి ఏసీపీ రమేశ్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఏసీపీ, వారిని కార్ఖానాలోని ఆర్కే ఫౌండేషన్ హెల్త్‌కేర్ సెంటర్‌కు తరలించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామకృష్ణ వారికి ఆశ్రయం కల్పించి, అవసరమైన అన్ని సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. తమ సంస్థ ద్వారా అనాథ వృద్ధులకు సాయం అందిస్తున్నామని, ఎవరైనా అవసరంలో ఉంటే తనను సంప్రదించాలని (9866491506) ఆయన కోరారు.